ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

5



చిత్తూరు జిల్లా వార్తలు

మంగళవారం 7 మే 2024

ఆంధ్రజ్యోతి పాఠకులకు గమనిక

ఆంధ్రజ్యోతి కొత్త చందాదారులుగా చేరదలచుకున్న వారు అలాగే ప్రస్తుత చందాదారులకు పేపరు పంపిణీ విషయంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఈ క్రింది ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.

తిరుపతి, చంద్రగిరి, రేణిగుంట	: 99854 38368
చిత్తూరు, పూతలపట్టు, గంగాధర నెల్లూరు	: 99854 10940
పలమనేరు, కుప్పం, పుంగనూరు	: 97036 18724
మదనపల్లి, పీలేరు, తంబళ్లపల్లి	: 99854 22298
శ్రీకాళహస్తి, పుత్తూరు, నగరి, సత్యవేడు	: 99890 59755

కొనసాగిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

రెండో రోజు తక్కువగానే నమోదైన పోలింగ్

నేడు, రేపు ఓటు వేసే అవకాశం



చిత్తూరు పీవీకేఎన్ సెంటర్‌లో ఓటు కోసం వచ్చిన ఉద్యోగులు

చిత్తూరు కలెక్టరేట్, మే 6: చిత్తూరు కలెక్టరేట్‌తోపాటు మిగిలిన ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్లలో రెండో రోజైన సోమవారం కూడా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కొనసాగింది. ఎక్కువ సంఖ్యలో ఉద్యోగులు ఆదివారం తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సోమవారం అత్యవసర సేవలందించే పోలీసు, వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులతోపాటు మీడియా పర్సన్స్, వీడియో గ్రాఫర్లు ఓటు వేశారు. ఎండ వేడిమి దృష్ట్యా అన్ని కేంద్రాల్లోనూ ఓటర్లకు మౌలిక సదుపాయాలు కల్పించారు. తాగునీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచారు. నియోజకవర్గాల వారీగా పుంగనూరులో 226, నగరి 211, గంగాధరనెల్లూరు 171, చిత్తూరు 697, పూతలపట్టు 423, పలమనేరు 691, కుప్పంలో 289 మంది ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం కల్పించిన వెసులుబాటుతో మంగళ, బుధవారాల్లోనూ పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కొనసాగుతుంది.

నియోజకవర్గం పేరు	మొత్తం ఓటర్లు	ఆదివారం పడ్డ ఓట్లు	సోమవారం పడ్డ ఓట్లు	మొత్తం పడ్డ ఓట్లు
పుంగనూరు	1,842	1,462	226	1,688
నగరి	1,231	922	212	1,134
జీడీనెల్లూరు	1,528	1,301	171	1,472
చిత్తూరు	2,977	1,876	697	2,573
పూతలపట్టు	1,627	1,115	423	1,538
పలమనేరు	1,827	1,004	691	1,695
కుప్పం	908	599	289	888



కలెక్టరేట్‌లోని ఫెసిలిటేషన్ సెంటర్‌లో అధికారులకు సూచనలు ఇస్తున్న కలెక్టర్ షన్మోహన్

కుప్పం నియోజకవర్గంలో నేడు, రేపు నారా భువనేశ్వరి పర్యటన

కుప్పం, మే 6: తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి మంగళ, బుధవారాలలో కుప్పం నియోజకవర్గంలో పర్యటించనున్నారు. మొదటి రోజున శాంతిపురం, రెండవ రోజున కుప్పం, రామకుప్పం మండలాలలో రోడ్‌షోలు నిర్వహిస్తారు. అక్కడక్కడా జనాలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. మంగళవారం సాయంత్రం 4.15 గంటలకు బెంగళూరు నుంచి కుప్పం చేరుకుంటారు. 6.45గంటలకు శాంతిపురం మండలం అనికెర క్రాస్, 7.30 సోగడబల్ల, 8.15 కెనమాకులపల్లె, 9 కడపల్లె, 9.30కు కుప్పం పీఈఎస్ వైద్య కళాశాలకు చేరుకుని రాత్రి బస చేస్తారు. బుధవారం ఉదయం 9గంటలకు రామకుప్పం మండలం బందార్లపల్లె, 9.30 పెద్దగరిగపల్లె, 10 పల్లికుప్పం, 10.30 పంద్యాలమడుగు, 11 పీఎంకే తాండా, 11.30 ననియాల, 12 89 పెద్దూరు, 12.30 ఆరిమానుపెంట, 1 రిజర్వ్‌డ్, 2 వీర్నమల, 3 బల్ల, 3.30 కుర్లపల్లె, 4 గోవిందపల్లె 5గంటలకు కుప్పం మండలం కంగుంది, 6 దాసేగానూరు, 7 తంబిగానిపల్లె, 8 పీఈఎస్ వైద్య కళాశాలకు చేరుకుని రాత్రి బసచేస్తారు.

సదుంలో దగ్ధమైన బీసీవై పార్టీ ఇన్నోవా



పుంగనూరు, మే6 : సదుంలో గత నెల 29వ తేదీ వైసీపీ మూకల దాడిలో ధ్వంసమైన బీసీవై పార్టీకి చెందిన ఇన్నోవా కారు దగ్ధమైన విషయం సోమవారం వెలుగుచూసినట్లు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. మంత్రి పెద్దిరెడ్డి స్వగ్రామం సదుం మండలం ఎర్రాతివారిపల్లెలో ప్రచారానికి వెళ్లిన రామచంద్రయాదవ్ వాహనాలపై దాడి జరగడంతో తమ వాహనాలను పోలీసు స్టేషన్ వద్ద ఉంచగా పోలీసులు వైసీపీ శ్రేణులకు అప్పగించి దగ్ధం చేశారని పోస్టుచేశారు.



చిత్తూరులో ఓటు వేస్తున్న వృద్ధురాలు - రామకుప్పం మండలం చెల్దిగానిపల్లెలో దివ్యాంగురాలు - చిత్తూరు వేపమాను వీధిలో 90 ఏళ్ల రిటైర్డ్ పోస్టుమాస్టర్ వెంకటేష్

ప్రశాంతంగా హోం ఓటింగ్

చిత్తూరు కలెక్టరేట్, మే 6: తొలిసారి అమలుచేస్తున్న హోం ఓటింగ్‌కు జిల్లాలో మంచి స్పందన వచ్చింది. బందోబస్తు నడుమ సోమవారం నుంచి హోం ఓటింగ్ ప్రారంభమైంది. ఈ ప్రక్రియ మంగళవారమూ కొనసాగనుంది. జిల్లాలో 566 మందికి హోం ఓటింగ్ ప్రక్రియ ద్వారా ఓటు హక్కు కల్పించారు. ఇందులో తొలిరోజు 308 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. పుంగనూరులో 54 మంది, నగరిలో 90 మంది, చిత్తూరు 49 మంది, పలమనేరులో 37 మంది, కుప్పంలో 78 మంది ఓటు వినియోగించుకున్నారు. ఈ ప్రక్రియ కోసం జిల్లా యంత్రాంగం మొబైల్ పోలింగ్ టీములను ఏర్పాటు చేసింది. వారి ఇళ్లలోనే రహస్య ఓటింగ్ పద్ధతిలో హోంఓటింగ్ ప్రక్రియ ఏర్పాటు చేశారు. తొలిరోజు హెచ్చుసంఖ్యలో వృద్ధులు, దివ్యాంగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గతంలో వృద్ధులు విధిగా పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓటు హక్కు వినియోగించుకోవాల్సి వచ్చింది. పోలింగ్ కేంద్రాలకు వెళ్లడం, బూత్‌లోకి వెళ్లి ఓటు వేయడం, తిరిగి ఇంటికి చేరుకోవడానికి చాలా ఇబ్బంది పడేవారు. దీన్ని గుర్తించిన కేంద్ర ఎన్నికల సంఘం ప్రస్తుత ఎన్నికల్లో తొలిసారిగా హోంఓటింగ్ ప్రక్రియకు శ్రీకారం చుట్టింది.

కాలు విరగడంతో ఓటు వేస్తానని అనుకోలేదు



సుమారు 50 నుంచి 60 సంవత్సరాల నుంచి ఓటు వేస్తున్నా. రెండునెలల క్రితం గుర్తు తెలియని వాహనం ఢీకొనటంతో కాలు విరగడంతో మంచానపడ్డాను. ఈ ఏడాది ఆమినిగుంటకు పోయి ఓటు వేయలేనని అనుకున్నా. నాలాంటి వాళ్ల కోసం ఇంటికాడే ఓటు వేసే పద్ధతి బాగా ఉంది.

-మునివెంకటమ్మ, బూరగపల్లె, చౌడేపల్లె మండలం

ఈనెల 10న బ్రహ్మాండమైన విడుదల



గ్రూప్ థియేటర్	-	తిరుపతి
గౌరి కాంప్లెక్స్	-	అనంతపూర్
సిద్ధార్థ	-	ధర్మవరం
పద్మావతి	-	పెనుగొండ
మల్లేశ్వరి	-	ఉరవకొండ
వెంకటేశ్ కాంప్లెక్స్	-	కర్నూల్
అభిరామ్	-	నంద్యాల
ద్వారకా కాంప్లెక్స్	-	ఆదోని
చాంద్	-	ప్రొద్దుటూర్
వెంకటేశ్వర	-	మైదుకూర్
వెంకటేశ్వర	-	బి. కొత్తకోట

SMART FILMS 9705035222

కుప్పం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై

ఏసీబీ దాడులు

రూ.25 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ సబ్ రిజిస్ట్రార్, జూనియర్ అసిస్టెంట్

కుప్పం, మే 6: కుప్పం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సోమవారం ఏసీబీ దాడులు జరిగాయి. భూమి రిజిస్ట్రేషన్ కోసం ఒక మహిళ నుంచి డాక్యుమెంట్ రైటర్ ద్వారా రూ.25 వేలు లంచం తీసుకుంటూ సబ్ రిజిస్ట్రార్ వెంకటసుబ్బయ్య, జూనియర్ అసిస్టెంట్ మోహన్‌బాబు పట్టుబడ్డారు. తిరుపతి ఏసీబీ అడిషనల్ ఎస్పీ దేవప్రసాద్ వివరాల మేరకు.. కుప్పానికి చెందిన షణ్ముగం వాణి కుప్పం మండలం కూర్మానిపల్లెకు చెందిన ఎం.రాజు నుంచి 1.60 ఎకరాల భూమిని కొనుగోలు చేశారు. రిజిస్ట్రేషన్ కోసం సబ్ రిజిస్ట్రార్ వెంకటసుబ్బయ్య, జూనియర్ అసిస్టెంట్ మోహన్‌బాబు రూ.50 వేలు లంచం డిమాండ్ చేశారు. అంత ఇవ్వలేనని ఆమె చెప్పడంతో రూ.25 వేలకు బేరం కుదుర్చుకున్నారు. ఈ విషయమై బాధితురాలు తిరుపతి ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశారు. డబ్బు డాక్యుమెంట్ రైటర్ షణ్ముగానికి ఇస్తుండగా అడిషనల్ ఎస్పీ దేవప్రసాద్ ఆధ్వర్యంలో డీఎస్పీలు ప్రశాంతి, రవి, మనోహచారి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అతడిని విచారించగా సబ్ రిజిస్ట్రార్ వెంకటసుబ్బయ్య, జూనియర్ అసిస్టెంట్ మోహన్‌బాబుల సూచన మేరకే లంచం తీసుకున్నట్లు తెలిపారు. దీంతో వారిని అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే 14400 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని అడిషనల్ ఎస్పీ దేవప్రసాద్ సూచించారు.



పట్టుబడ్డ సొమ్ముతో జూనియర్ అసిస్టెంట్ మోహన్‌బాబు, సబ్ రిజిస్ట్రార్ వెంకటసుబ్బయ్య, డాక్యుమెంట్ రైటర్ షణ్ముగం



సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో తనిఖీలు చేస్తున్న ఏసీబీ అధికారులు

డీఐజీ అమ్మిరెడ్డిపై బదిలీ వేటు

సదుం ఘటనలో బీసీవైపీ అధ్యక్షుడు రామచంద్రయాదవ్ ఫిర్యాదు ఫలితం

మరో ఇద్దరు పోలీసు అధికారులపైనా చర్యలకు అవకాశం



అనంతపురం డీఐజీ అమ్మిరెడ్డి

పుంగనూరు, మే6: అనంతపురం రేంజ్ డీఐజీ అమ్మిరెడ్డిపై ఎన్నికల సంఘం బదిలీ వేటు వేసింది. గత నెల 29వ తేదీ పుంగనూరు బీసీవై పార్టీ అభ్యర్థి బోడే రామచంద్రయాదవ్ సదుం మండలంలో ఎన్నికల ప్రచారం చేస్తుండగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్వగ్రామం ఎర్రాతివారిపల్లెలో వైసీపీ శ్రేణులు అడ్డుపడి దౌర్జన్యానికి దిగిన విషయం విదితమే. ఈ ఘటనలో బీసీవై పార్టీకి చెందిన 17వాహనాలు ధ్వంసమై, పలువురు గాయపడ్డారు. సదుం పోలీస్‌స్టేషన్ ఎదుటే ప్రచార రథాన్ని దహనం చేశారు. రామచంద్రయాదవ్ పోలీస్‌స్టేషన్‌లోకి వెళ్లగా అక్కడా దాడికి ప్రయత్నించారు.ఈవిషయమై రామచంద్రయాదవ్ ఈనెల 3వ తేదీన కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘాలకు ఫిర్యాదు చేశారు. డీఐజీ మంత్రి పెద్దిరెడ్డికి అనుకూలంగా వ్యవహరించారని పేర్కొన్నారు. ఈ క్రమంలో డీఐజీ అమ్మిరెడ్డిని విధుల నుంచి తప్పిస్తూ వెంటనే రిలీవ్ కావాలని ఎన్నికల సంఘం ఆదేశించింది. అలాగే సదుం ఎస్ఐ మారుతి బీసీవై పార్టీ శ్రేణులపై గొడవ చేయడానికి వైసీపీ వారితో చేతులు కలిపారని, వైప్లస్ భద్రత గల తనపై పోలీస్‌స్టేషన్‌లో దాడి చేయడానికి వచ్చినా పట్టించుకోలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. పుంగనూరు సీఐ బి.రాఘవరెడ్డి సదుం ఘటనలో బీసీవై పార్టీకి చెందిన క్షతగాత్రులను ఆస్పత్రి నుంచి తీసుకెళ్లి ఎన్‌కౌంటర్ చేస్తానని బెదిరించి, మూడు రోజుల తర్వాత జడ్జి ఎదుట హాజరుపరిచారని, గాయపడిన వారిని చిత్రహింసలకు గురి చేశారని ఫిర్యాదు చేశారు. ఆ ఇద్దరిపైనా చర్యలకు ఎన్నికల కమిషన్ సిద్ధమవుతున్నట్లు సమాచారం.

మద్యంతో పట్టుబడ్డ వైసీపీ నేత అరెస్టు



బంగారుపాళ్యం, మే 6 : కర్ణాటక మద్యంతో పట్టుబడిన వైసీపీ నేతను పోలీసులు అరెస్టు చేశారు. సెబ్ సీఐ హరికృష్ణకు సోమవారం అందిన రహస్య సమాచారం మేరకు మండలంలోని కామాక్షిపురం క్రాస్ వద్ద మామిడి తోట వద్ద దాచి ఉంచిన 96 బాటిళ్ల కర్ణాటక మద్యాన్ని సెబ్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. దానికి సంబంధించి వైసీపీ నేత ఆవుల ప్రకాష్‌ను అదుపులోకి తీసుకుని, రిమాండ్‌కు తరలించారు. అదే గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు అమర్‌నాథ్‌పై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.



Saptagiri Grameena Bank సప్తగిరి గ్రామీణ బ్యాంక్ सप्तगिरि ग्रामीण बैंक

(Public Sector RRB : Sponsored by Indian Bank)

HEAD OFFICE::CHITTOOR-AP

AUDITED FINANCIAL RESULTS FOR THE YEAR ENDED 31st MARCH 2024

BALANCE SHEET AS ON 31.03.2024 (Amt in 000s)

LIABILITIES	As on 31-03-2024	As on 31-03-2023
Capital	1,77,705	1,77,705
Share Capital Deposits	-	-
Reserves & surplus	1,75,75,722	1,40,72,687
Deposits	13,14,60,168	11,93,71,278
Borrowings	3,51,92,894	3,64,29,838
Other Liabilities	64,04,295	51,74,695
TOTAL	19,08,10,784	17,52,26,203
ASSETS		
Cash and Balances with RBI	39,66,510	33,43,207
Balances with Banks and Money at Call & Short Notice	5,81,43,206	7,22,88,243
Investments	1,39,70,248	1,19,19,994
Advances (excluding IBPC)	11,00,04,155	8,42,93,360
Fixed Assets	2,50,143	1,76,621
Other Assets	44,76,522	32,04,778
TOTAL	19,08,10,784	17,52,26,203
Contingent Liabilities	23,85,915	2,29,474

PROFIT AND LOSS ACCOUNT FOR THE YEAR ENDED 31.03.2024 (Amt in 000s)

I INCOME		
Interest Earned	1,74,61,356	1,36,52,264
Other Income	15,61,335	14,05,134
Provisions Written Back	-	-
TOTAL	1,90,22,691	1,50,57,398
II EXPENDITURE		
Interest Expended	1,10,82,517	80,19,136
Operating Expenses	18,65,268	16,62,007
Provisions and Contingencies	12,72,951	18,62,186
Provision for Investments and Others	-	-
TOTAL	1,42,20,736	1,15,43,329
III PROFIT & LOSS		
Net profit for the year	48,01,955	35,14,069
Provision for Income Tax	13,74,000	9,52,500
Deferred Tax Liability/[DTA]	75,080	78,596
TOTAL	35,03,035	26,40,165
IV APPROPRIATIONS		
Transfer to Statutory Reserves	7,00,607	5,28,033
Transfer to Other Reserves	-	-
Balance carried over to Balance Sheet	28,02,428	21,12,132
TOTAL	35,03,035	26,40,165

Growth	
Gross Profit Rs.607.49 Cr YoY Growth 12.99%	↑
Net Profit Rs.350.30 Cr YoY Growth 32.68%	↑
Business per Branch Rs.105.97 Cr YoY Growth 12.41%	↑
Business per Employee Rs. 22.08 Cr YoY Growth 1.61%	↑
Owned Funds Rs. 1775.34 Cr YoY Growth 24.58%	↑
Deposits Rs. 13146.02 Cr YoY Growth 10.13%	↑
Advances Rs. 12816.57 Cr YoY Growth 26.63%	↑
Total Business Rs. 25962.59 Cr YoY Growth 17.70%	↑
Gross NPA of Total Advances is 0.46% YoY growth 15 bps	↓
Net NPA 0 %	

Notes: 1. The above financial results have been audited by the statutory central auditors of the bank in line with the guide lines issued by NABARD and are approved by the Board of Directors in their meeting held on 06.05.2024
2. The financial results have been prepared following same accounting polices and practices as those followed in the previous financial year ended 31.03.2023.
3. The financial results have been arrived at, after considering provisions for standard assets, Non performing Assets as per prudential norms issued by RBI and provisions for Gratuity, Leave encashment, depreciation on assets, deferred tax and income tax, pension Fund etc.

CHITTOOR 06.05.2024	M/s Niranjan & Narayan CHARTERED ACCOUNTANTS	J RAMAKRISHNA Asst. Gen. MANAGER (A & I)	D PRABAHARAN GENERAL MANAGER	A S N PRASAD CHAIRMAN

Net Banking, Mobile Banking & UPI services have been introduced to our Customers during FY 2023-24



బోసిపోయిన చిత్తూరు ఎమ్మెస్సార్ సర్కిల్

‘మండే’ ఎండలు

రెడ్ జోన్‌లోకి రెండు, ఆరెంజ్ జోన్‌లో ఐదు మండలాలు

చిత్తూరు కలెక్టరేట్, మే 6: జిల్లాలో ఎండలు మండిపోతున్నాయి. గడచిన రెండు రోజులు అక్కడక్కడా వర్షం కురిసినా లాభం లేకుండా పోయింది. పలు మండలాల్లో సోమవారం 40 డిగ్రీలకు మించి ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. గంగవరం, పెద్దపంజాణి మండలాలు రెడ్‌జోన్‌లోకి, బంగారుపాళ్యం, కుప్పం, పలమనేరు, పులిచెర్ల, పుంగనూరు మండలాలు ఆరెంజ్ జోన్‌లోకి వెళ్లాయి. వెదురుకుప్పంలో 44.8, శ్రీరంగరాజపురం 43.9, నగరి, పెద్దపంజాణి 43.7, వి.కోట 43.6, పూతలపట్టు 42.5, రామకుప్పం 42.4, పెనుమూరు, నింద్ర 41.8, సోమల 41.7, పలమనేరు, విజయపురం, రొంపిచెర్ల 41.5, తవణంపల్లె 41.3, సదుం 41, పుంగనూరు 40.6, పులిచెర్ల 40.4, పాలసముద్రం, గంగవరం 40.3, శాంతిపురం 40 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.

ఈవీఎంల కమీషనింగ్ పూర్తి



ఈవీఎంల కమీషనింగ్ నిర్వహిస్తున్న జేసీ

చిత్తూరు కలెక్టరేట్, మే 6: చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గంలోని 226 పోలింగ్ కేంద్రాల్లో ఈనెల 13న పోలింగ్ జరుగనుందని, పోలింగ్ రోజుకు అవసరమైన ఈవీఎం మిషన్లకు సంబంధించి కమీషనింగ్ నిర్వహించినట్లు రిటర్నింగ్ అధికారి, జేసీ శ్రీనివాసులు తెలిపారు. సోమవారం రాత్రి పీవీకేఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పోటీలోని అభ్యర్థులు, రాజకీయపార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎంల కమీషనింగ్ జరిగింది. బ్యాలెట్ యూనిట్లు, గుర్తులు కలిగిన బ్యాలెట్ పేపర్, వీవీప్యాట్‌లో అభ్యర్థులకు కేటాయించిన గుర్తులు అమర్చారు. వీటిని ఎలాంటి తప్పులు జరగకుండా సెట్‌చేయాలని సూచించారు. కౌంటింగ్ నాడు ఒక్కో రౌండుకు 33 టేబుల్స్ చొప్పున తొమ్మిది రౌండ్ల లో చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గానికి సంబంధించి ఓట్ల లెక్కింపు జరిగే అవకాశం ఉంద న్నారు. ఈవీఎం లను సీల్ చేశారు. కార్యక్రమంలో ఏఆర్వోలు, సెక్టోరల్ అధికా రులు, భెల్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

శ్రీవారి హుండీ ఆదాయం రూ.3.28 కోట్లు

తిరుమల, మే 6 (ఆంధ్రజ్యోతి): తిరుమల వేంకటేశ్వరస్వామి హుండీ ఆదాయం రూ.3.28 కోట్లు లభించింది. శనివారం ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులు సమర్పించిన హుండీ కానుకలను టీటీడీ ఆదివారం పరకామణి లెక్కింపులు నిర్వహించింది. ఈమేరకు ఆదాయం లభించినట్లు సోమవారం ఉదయం ప్రకటించింది. ఇక, ఆదివారం 81,927 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకోగా, 29,196 మంది తలనీలాలు సమర్పించారు.

తిరుమలలో అయోధ్యకాండ పారాయణం

తిరుమల, మే 6 (ఆంధ్రజ్యోతి): లోక కల్యాణార్థం శ్రీవారిని ప్రార్థిస్తూ తిరుమలలోని నాదనీరాజనం వేదికపై సోమవారం ఉదయం జరిగిన పదో విడత అయోధ్యకాండ అఖండ పారాయణంతో తిరుమల సప్తగిరులు మార్మోగాయి. అయోధ్యకాండలోని 35 నుంచి 39వ సర్గవ రకు ఐదు సర్గల్లోని 164 శ్లోకాలను, యోగవాశిష్టం, ధన్వంతరి మహామంత్రంలోని 25 శ్లోకాలు కలిపి మొత్తం 189 శ్లోకాలను పారాయణం చేశారు. ధర్మగిరి వేదపాఠశాల పండితులు రామానుజాచార్యులు, అనంత, మారుతి శ్లోకపారాయణం చేశారు. ఉదయం 7 నుంచి 9 గంటల వరకు జరిగిన ఈపారాయణంలో ధర్మగిరి వేదపాఠశాల, ఎస్వీ వేద విశ్వవిద్యాలయం అధ్యాపకులు, ఎస్వీ వేదాధ్యయన సంస్థకు చెందిన వేద పారాయణదారులు, జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయానికి చెందిన శాస్త్ర పండితులు పాల్గొన్నారు. ఈసందర్భంగా అన్నమాచార్య ప్రాజెక్ట్ కళాకారులు రాజేష్ బృందం 'దేవతల గాచిన దేవుడితడు, రామ రామ శ్రీరఘురామ' అనే కీర్తలను ఆలపించారు.

భక్తుడిపై ట్యాక్సీ డ్రైవర్ దాడి

తిరుమల, మే 6 (ఆంధ్రజ్యోతి): తిరుమలలో ఓ భక్తుడిపై ట్యాక్సీ డ్రైవర్ దాడి చేశాడు. సోమవారం రైల్వేకోడూరుకు చెందిన ఓ భక్తబృందం శ్రీవారిని దర్శించుకుని రాంభగీచ-2 ముందున్న పార్కింగ్ వద్దకు చేరుకుంది. తమ కారును వెనక్కితీసే క్రమంలో ట్యాక్సీని ఢీకొంది. దాంతో ట్యాక్సీ డ్రైవర్, భక్తుల మధ్య వాగ్వాదం జరిగింది. మాటామాటా పెరిగి భక్తుడిపై ట్యాక్సీ డ్రైవర్ దాడి చేశాడు. సమాచారం అందుకున్న విజిలెన్స్ సిబ్బంది వచ్చి సర్దిచెప్పి పంపారు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు అందలేదు.

9న క్రికెట్ జట్ల ఎంపికలు

తిరుపతి(క్రీడలు), మే 6: చిత్తూరు జిల్లా బాయ్స్ అండ్ గర్ల్స్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2024-25 సీజన్‌కిగాను ఈనెల 9న సీనియర్, అండర్-19 బాయ్స్ క్రికెట్ జట్ల ఎంపికలు జరగనున్నాయి. ఈ మేరకు సంఘం జిల్లా అధ్యక్షుడు మాడ శ్రీనివాసులు సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సీనియర్లకు వయో పరిమితి లేదు. అండర్-19కి మాత్రం 2005సెప్టెంబరు1 నుంచి 2010 సెప్టెంబరు1 మధ్య జన్మించినవారు అర్హులు. ఆసక్తిగల అండర్-19 విభాగ ఎంపికలకు ఉదయం ఎనిమిది గంటలకు, సీనియర్స్ జట్టుకైతే మధ్యాహ్నం రెండు గంటలకు తుమ్మలగుంట మైదానానికి చేరుకోవాలి. వివరాలకు 98490 26131, 79818 80381 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

బిందు సేద్యానికి నీళ్లు..!

- వైసీపీ పాలనలో నీరుగారిన డ్రిప్ ఇరిగేషన్
- టీడీపీ హయాంలో ఏటా 30 వేల నుంచి 62 వేల ఎకరాలకు నీరు
- గత ఐదేళ్లలో 7,500 ఎకరాలు దాటని వైనం
- బకాయిలు పేరుకుపోవడంతో యూనిట్ల ఏర్పాటుకు ముందుకు రాని కంపెనీలు



పొలంలో ఏర్పాటు చేసిన బిందు సేద్యం యూనిట్

చిత్తూరు (సెంట్రల్), మే 6: ఏపీ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు (ఏపీఎంఐపీ) కింద అమలు చేస్తున్న బిందు, తుంపర్ల సేద్యానికి గడచిన ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా నీళ్ల వదిలేసింది. నీటి కొరతను తట్టుకుని సాగు చేయాలంటే బిందు, తుంపర్ల సేద్యం రైతుకు లాభసాటి. టీడీపీ హయాంలో 90 శాతం సబ్సిడీతో బిందు, తుంపర్ల యూనిట్లు మంజూరు చేసేవారు. యూనిట్ విలువ లక్ష రూపాయలు ఉంటే ఇందులో కేంద్రం వాటా 40 శాతం, రాష్ట్రం వాటా 50 శాతం, రైతు వాటా 10 శాతం ఉంటుంది. రైతు తన వాటా చెల్లిస్తే చాలు యూనిట్ పొందవచ్చు. అయితే 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దీని గురించి పట్టించుకోకపోవడం రైతుల పాలిట శాపంగా మారింది.

● 62వేల ఎకరాల నుంచి 7,500 ఎకరాలకు

గత తెలుగుదేశం ప్రభుత్వంలో రైతులు దరఖాస్తు చేసుకున్న నెల రోజుల్లో డ్రిప్ కంపెనీ ప్రతినిధులు యూనిట్ ఏర్పాటు చేసేవారు. ఏటా 30 వేల నుంచి 62 వేల ఎకరాల వరకు యూనిట్లు ఏర్పాటు చేసేవారు. తద్వారా 40 వేల నుంచి 75 వేల మంది రైతులకు లబ్ధి చేకూరేది. 2014 నుంచి 2019 వరకు 2.5 లక్షల ఎకరాల్లో బిందు తుంపర్ల సేద్యం యూనిట్లు ఏర్పాటు చేశారు. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత యూనిట్ల కోసం రైతులు ఏపీఎంఐపీ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా ప్రయోజనం లేకుండా పోతోంది. గడిచిన ఐదేళ్లలో ఏటా కేవలం 7,500 ఎకరాలకు మాత్రమే యూనిట్లు మంజూరు చేశారు. 2023-24లో బిందు, తుంపర్ల సేద్యాన్ని 17,500 ఎకరాల్లో విస్తరించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం 4,659 మంది రైతులు దరఖాస్తు చేసుకోగా 13,130 ఎకరాల్లో మాత్రమే యూనిట్లు మంజూరు చేశారు.

● డిపాజిట్లు కట్టి కార్యాలయాల చుట్టూ..

గడిచిన ఐదేళ్లలో బిందు, తుంపర్ల యూనిట్లకు జిల్లాలో 16 వేల మంది రైతులు దరఖాస్తు చేసుకున్నారు. తమ వాటా కింద 10 శాతం మొత్తాన్ని డీడీల రూపంలో చెల్లించారు. తర్వాత దాని గురించి ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో తమ డబ్బు తిరిగి చెల్లించాలని ఏపీఎంఐపీ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. కొందరికి ఇప్పటికే రూ.13 లక్షలు తిరిగి చెల్లించారు. మరో 90 మంది రైతులకు తిరిగి చెల్లించడానికి అంగీకరించారు.

● డ్రిప్ కంపెనీలకు రూ.60 కోట్లు బకాయిలు

జిల్లాలో ప్రధానంగా నాగార్జున, జైన్, ఫెనోలిక్స్, క్యాప్టెన్, కొఠారి, సిగ్నెట్ తదితర 20 కంపెనీలున్నాయి. రెండేళ్లుగా ఈ కంపెనీలకు ప్రభుత్వం రూ.60 నుంచి రూ.70 కోట్లు బకాయి పడింది. దీంతో డ్రిప్ యూనిట్లు ఏర్పాటు చేసేందుకు కంపెనీలు ముందుకు రావడం లేదు.

చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయండి



పుంగనూరులో హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలిస్తున్న చల్లా రామచంద్రారెడ్డి

పుంగనూరు రూరల్/చౌడేపల్లె మే6: చంద్రబాబు పుంగనూరు పర్యటనను విజయవంతం చేయాలని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా రామచంద్రారెడ్డి కోరారు. సోమవారం ఆయన హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించారు. అనంతరం నాయకులతో సమీక్షించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా చంద్రబాబుతోపాటు రాజంపేట బీజేపీ ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి మంగళవారం పుంగనూరులో రోడ్డు షో, ఎన్టీఆర్ సర్కిల్లో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అలాగే చౌడేపల్లెలో టీడీపీ నాయకుడు కార్తీక్ ఇంటి వద్ద జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు సుబ్రహ్మణ్యంరాజు, దినేశ్, మాధవరెడ్డి, సీవీ రెడ్డి, పోలీస్ గిరి, ప్రదీప్‌రాజు, హరి, రెడ్డి, కార్తీక్, చంద్రమౌళి, కుమార్ రెడ్డి, ప్రభాకర్, పవన్, శ్రీకాంత్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీలపై కపట ప్రేమ

- పేద పిల్లలకు రూ.లక్ష ఇస్తామంటూ ఎగనామం
- వైసీపీ ప్రభుత్వంపై మండిపడుతున్న ముస్లింలు

చిత్తూరు, మే 6: పేద ముస్లింల కోసం టీడీపీ అధికారంలోకి ఉన్నప్పుడు దుల్హన్ పథకాన్ని ప్రవేశపెట్టారు. ముస్లిం మహిళలకు పెళ్లికానుకగా రూ.50వేలు పెళ్లి రోజున అందించేవారు. ప్రతిపక్ష నేతగా ఉన్న జగన్ పేద ముస్లిం యువతులకు ఇచ్చే కానుక రూ.50వేలు ఏ మాత్రమూ సరిపోదని, తాను అధికారంలోకి వస్తే రూ. లక్ష ఇస్తానని హామీ ఇచ్చారు. ఇదే విషయాన్ని ప్రతి ఎన్నికల సభలోనూ ఊదరగొట్టారు. అధికారంలోకి వచ్చాక దుల్హన్ పథకం వైపు ఆలోచన చేయలేదు. దీంతో పేద ముస్లింలు మండిపడుతున్నారు. పెళ్లికూతురు పదో తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలని, ఈ రాష్ట్రానికి చెందిన అమ్మాయి అయి ఉండాలని, ఇలా రకరకాల షరతులు విధించి పథకాన్ని అందకుండా చేశారని వాపోతున్నారు. కులం, మతం చూడమని ఎన్నికల ప్రసంగాల్లో దంచికొట్టిన జగన్ తమకు మొండిచేయి చూపారని మైనార్టీ వర్గాలు మండిపడుతున్నాయి.

● టీడీపీ హయాంలో 650 మందికి లబ్ధి

2014 నుంచి 2019 వరకు దుల్హన్ పథకం ద్వారా ఉమ్మడి జిల్లా పరిధిలో టీడీపీ ప్రభుత్వం ఆర్థికసాయమందించింది. 650 మందికి ఒక్కో యువతికి రూ.50వేలు చొప్పున రూ.3.25 కోట్లను అందించింది. మరో 200 మంది ముస్లిం యువతులు ఆర్థికసాయం కోసం దరఖాస్తులు చేసుకోగా ఎన్నికల కోడ్ అడ్డంకిగా మారడంతో అవి అలాగే నిలిచిపోయాయి.

● డీఆర్‌డీఏ, మైనార్టీ శాఖల దాగుడుమూతలు

గతంలో మైనార్టీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో దుల్హన్ పథకాన్ని పర్యవేక్షించేవారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక ఈ పథకాన్ని షాదీతోఫా పథకం పేరుతో డీఆర్‌డీఏ శాఖకు అప్పగించారు. సచివాలయంలో దరఖాస్తు చేసుకున్న తర్వాత వాటిని మండల స్థాయిలో పరిశీలించి డీఆర్‌డీఏకు పంపిస్తారు. అయితే ఐదేళ్లుగా జిల్లాలో పట్టుమని పది మందికి కూడా ఆర్థిక చేయూత అందించలేదు. ఈ విషయమై మైనార్టీ శాఖ అధికారులను అడిగితే డీఆర్‌డీఏ శాఖపై, డీఆర్‌డీఏ అధికారులను అడిగితే మైనార్టీ శాఖపై నెపం మోపుకుంటున్నారు.

బైరెడ్డిపల్లెలో వర్షం

ఇళ్లలోకి ప్రవేశించిన మురుగునీరు





నెహ్రూనగర్‌లో ఇంట్లోకి ప్రవేశించిన మురుగునీరు

బైరెడ్డిపల్లె, మే 6: బైరెడ్డిపల్లెలో సోమవారం రాత్రి ఈదురుగాలులతో కూడిన వర్షం పడింది. గంటపాటు కురిసిన వర్షానికి నెహ్రూనగర్‌లో కాలువలు పొంగి రోడ్లపై మురుగునీరు ప్రవహించాయి.ఇళ్లలోకినీరు ప్రవేశించడంతో ఆప్రాంతవాసులు ఇబ్బందిపడ్డారు.రాత్రంతా ఆనీటిని బయటకు పోస్తూ కనిపించారు.డ్రైనేజీ సమస్య గురించి ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోక పోవడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని మండిపడ్డారు.

శేషాచల అడవులకు నిప్పు

మంగళం, మే 6: మంగళం సమీపంలోని ఎస్‌బీసీ బిల్డింగ్‌కు ఆనుకుని ఉన్న శేషాచల అడవులకు నిప్పు అంటుకుంది. సోమవారం మధ్యాహ్నం సమయంలో మంటలు చెలరేగాయి. ఈ ప్రాంతం మొత్తం ఎండు గడ్డి కావడంతో మంటలు వ్యాపించాయి. దాదాపు మూడు కిలోమీటర్ల మేర మంటలు వ్యాపించాయని, వాటిని ఆర్పివేసినట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు. ఈ మంటలకు కారణం ఆకతాయిలు నిప్పుపెట్టి ఉంటారని, ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠినచర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.



శేషాచలకొండల్లో మంటలు

ఫ్యానూ లేదు గాలీ లేదు!



తిరుపతి(విశ్వవిద్యాలయాలు), మే 6 : జగన్ ఊదరగొడుతున్న సంక్షేమం అంతా శుద్ధ డ్రామా అని సినీ నటుడు పృధ్వీరాజ్ అభిప్రాయపడ్డారు. తిరుపతిలో సోమవారం జనసేన తరపున ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 'నిజానికి రాష్ట్రంలో ఫ్యానూ లేదు, గాలీ లేదు. 2019లో కూడా వైఎస్ బొమ్మతో జగన్ గెలిచాడు తప్ప సొంత శక్తితో కాదు.పరదాల మాటున తిరిగే జగన్ ఈసారి ఓడిపోవడానికి సిద్ధం అయ్యారు. ప్రధానికి కూడా లేనంతమంది సలహాదారులను పెట్టుకున్నారే.జాబ్ క్యాలెండర్ , డీఎస్సీ నోటిఫికేషన్‌పై వారెందుకు సలహా ఇవ్వలేదో చెప్పాలి.నిరుద్యోగుల ఆగ్రహానికి వైసీపీ బలికాక తప్పదు. ఈసారి కూటమికి 136 అసెంబ్లీ, 21 పార్లమెంటు స్థానాలు వస్తాయి.ఉత్తరాంధ్ర, గోదావరి, కృష్ణా, గుంటూరు, నెల్లూరు జిల్లాల్లో క్లీన్ స్వీప్ ఖాయం. అన్నింటా తన బొమ్మలు వేసుకుంటున్న జగన్ చివరికి సమాధిపైనా వేసుకుంటాడేమోనని నా అనుమానం.అయినా చెల్లి కట్టుకున్న పసుపు చీరపైనా కామెంట్ చేసిన జగన్ గురించి ఏం మాట్లాడతాం?'

ఆసరా సొమ్ము జమ కాలేదని నిరసన



నిరసన తెలుపుతున్న మహిళలు

వరదయ్యపాళెం, మే 6: బటన్ నొక్కి మూడు నెలలు గడుస్తున్నామా ఆసరా సొమ్ము తమ ఖాతాల్లో జమ కాలేదని కువ్వాకొల్లి డ్వాక్రా సంఘాల మహిళలు సోమవారం వరదయ్యపాళెం వెలుగు కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్సార్ ఆసరా కింద డ్వాక్రా సంఘాలకు నగదు జమ చేసేందుకు సీఎం జగన్ బటన్ నొక్కి మూడు నెలలు గడుస్తున్నా ఇంతవరకు దుర్గాబాయ్, వెంకయ్యస్వామి సంఘాల ఖాతాల్లో నగదు జమ కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సంఘమిత్రను అడిగితే సమాధానం చెప్పలేదన్నారు. వరదయ్యపాళెం చేరుకుని వెలుగు కార్యాలయం అధికారులకు విన్నవించగా వారుసైతం నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో నిరసన తెలిపామని చెప్పారు. దుర్గాబాయ్ సంఘాన్ని 25 సంవత్సరాలుగా నడుపుతున్నామని, సభ్యులకు రూ.1.25లక్షలు, 17 ఏళ్లుగా నడుపుతున్న వెంకయ్యస్వామి సంఘానికి రూ.84వేలు రావాల్సి ఉందన్నారు. తమ సంఘాలకు నగదు జమ కాకపోతే ఎన్నికల్లో ఓటుతో సమాధానం చెబుతామని వారు స్పష్టం చేశారు.

ప్రజల సాధకబాధకాలను తీర్చేది టీడీపీనే





మహిళలకు సూపర్‌సిక్స్ పథకాలపై అవగాహన కల్పిస్తున్న మురళీమోహన్, బండపల్లెలో మాట్లాడుతున్న దగ్గుమళ్ల ప్రసాద్‌రావు

పూతలపట్టు, మే 6: ప్రజల సాధక, బాధలను తీర్చేది టీడీపీ అని ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ల ప్రసాద్‌రావు, ఎమ్మెల్యే మురళీ మోహన్ అన్నారు. సోమవారం వారు మండలంలోని బండపల్లె పంచాయతీ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాముడి పాలన రావాలంటే సీఎం చంద్రబాబు కావాలన్నారు. గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయాలంటే టీడీపీని ఆదరించాలన్నారు. ఎం. బండపల్లె గ్రామంలో రోడ్డు షో ప్రజలను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పార్లమెంటు అధ్యక్షుడు సీఆర్ రాజన్, మాజీ ఎమ్మెల్యే సీకేబాబు, మాజీ కార్పొరేటర్ వసంతకుమార్, నాయకులు యువరాజులు నాయుడు, దొరబాబు చౌదరి, గంగారపు గోపి, చంద్రమౌళి, రామానుజం, పయణి, జయరామ్, ఎల్‌బీఐ లోకేష్‌రెడ్డి, రామ్మూర్తిరెడ్డి, హిమగిరినాయుడు తదితరులు పాల్గొన్నారు.

రాయలచెరువును నీటిపారుదల ప్రాజెక్టుగా చేస్తా



రామచంద్రాపురంలో మాట్లాడుతున్న దగ్గుమళ్ల ప్రసాదరావు

రామచంద్రాపురం : రాయలచెరువు లోతట్టు, దిగువ ప్రాంతాల రైతులతో చర్చించి అందరి ఆమోదంతో చిన్న పారుదల ప్రాజెక్టుగా రాయలచెరువును అభివృద్ధి చేస్తానని చిత్తూరు టీడీపీ పార్లమెంటు అభ్యర్థి దగ్గుమళ్ల ప్రసాదరావు అన్నారు. రామచంద్రాపురం మండలంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నానీతో కలిసి ఆయన ప్రచారంలో పాల్గొన్నారు. దగ్గుమళ్ల మాట్లాడుతూ నిరుద్యోగ యువతను ఆదుకునేందుకు పరిశ్రమల ఏర్పాటు దిశగా కృషిచేస్తామని చెప్పారు. మారుమూల పల్లె నుంచి పారిశ్రామికవేత్తగా ఎదిగిన కేశవులు నాయుడును యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. చంద్రగిరి నియోజకవర్గాన్ని గాలికివదిలి ఎమ్మెల్యే తన సంపాదనతో కుటుంబావృద్ధి చేసుకున్నారన్నారు.

ఓటుకు రూ.2వేలు

తిరుపతిలో ప్రధాన పార్టీల నగదు పంపకాలు షురూ

తిరుపతి,మే 6 (ఆంధ్రజ్యోతి) : సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌కు వారం రోజుల గడువుండగానే తిరుపతిలో నగదు పంపకాలు మొదలయ్యాయి. ఓటర్లను మచ్చిక చేసుకునేందుకు ఓటుకు రూ.2వేల చొప్పున అందజేస్తున్నారు. పోలింగ్‌కు ముందు మళ్లీ తాయిలాలుంటాయని కూడా చెబుతూ..తమకే ఓటు వేయాలని కోరుతున్నారు. ప్రధాన పార్టీల వార్డు స్థాయి నాయకులను పక్కన పెట్టుకుని అభ్యర్థుల ముఖ్య అనుచరులు ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు డబ్బులు ఇస్తున్నారు. కొన్ని చోట్ల ఒక చోట తిష్టవేసి ఓటర్లకు ఫోన్లు చేసి పిలిపించుకుని ఇంట్లో ఎన్ని ఓట్లు ఉంటే అన్ని రూ.2వేలు చొప్పున ముట్టచెబుతున్నారు. నిజానికి తొలుత రూ.500 చొప్పున పంచుదామని ఒక పార్టీ భావించింది. అయితే ప్రత్యర్థి పార్టీ ఒకేసారి రూ.2వేలు పంపిణీకి రంగం సిద్ధం చేయడంతో తప్పని పరిస్థితుల్లో బడ్జెట్‌ను పెంచుకున్నారు. నగదు తీసుకోనివారికి ఖరీదైన గిఫ్టులు కూడా ఇస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది. సంఘాల సభ్యులకు మందు పార్టీలు ఇచ్చి మత్తులో ముంచుతున్నారు.అందుబాటులో లేనివారికి, కొన్ని కాలనీలకు ఆన్‌లైన్ పేమెంట్లు చేసేందుకు ఎమ్మెల్యే అభ్యర్థులు కో-ఆర్డినేటర్లను నియమించుకున్నట్టు తెలుస్తోంది. లక్ష రూపాయలకు మించకుండా ఫోన్‌పే, గూగుల్ పే ద్వారా నగదు బదిలీ అవుతున్నట్టు సమాచారం. ఒక్కో ఏజెంటు దాదాపు వందమందికి పైగా ఓటర్లను సమీకరించి యూపీఐ యాప్‌ల ద్వారా నగదు బదిలీ చేస్తున్నట్టు సమాచారం.

● ప్రచార పర్వంలోనూ కరుగుతున్న మూటలు

రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రచారంలో దూకుడు పెంచాయి. ఇంటింటి ప్రచారంలోనే పార్టీల ప్రచార బలం కనిపిస్తోంది. తిరుపతిలో ఒక్కో డివిజన్‌కు లక్ష రూపాయల చొప్పున రోజూ ఆయా రాజకీయ పార్టీలు డివిజన్ ఇన్‌చార్జికి ముట్టచెబుతున్నట్టు తెలుస్తోంది. డివిజన్‌కు సరాసరిగా 5 బూత్‌లు ఉంటే ఒక్కోబూత్‌కు రూ.20వేలు చొప్పున ఇవ్వాల్సి వస్తోంది. బూత్ ఇంచార్జులు రూ.300 నుంచి రూ.600 వరకు ఇచ్చి 30మంది ప్రచారకర్తలను పెట్టుకుంటున్నారు. ఉదయం, సాయంత్రం కలిపి రెండు గంటల పాటు జెండా పట్టుకుని ప్రచారం చేస్తారు. కొన్ని బూత్‌ల్లో అయితే ఒక పూటతోనే సరిపెట్టేసి ప్రచార కర్తలకు రూ.300 మాత్రమే ఇచ్చి మిగిలింది జేబులో వేసుకుంటున్నారు.

రేణిగుంటలో వలంటీర్ల సహకారం

రేణిగుంట : రేణిగుంట పట్టణంలో అయితే ప్రచారంలోనే నగదు పంపిణీ కూడా జరిగిపోతోంది.సోమవారం సాయంత్రం వైసీపీ నాయకులు రాజీనామా చేసిన వలంటీర్లు, కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహించారు.వలంటీర్లు చూపించిన ఇళ్లలోకి వెళ్లి డబ్బులు పంచారని సమాచారం.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
తిరుపతి - 9160195583, 9703618708, 9703618705, 9703618710, 9985411629, 9985410347, 9985411003
చిత్తూరు - 9985411584, 9985403122
మదనపల్లె - 9985417476, 9848161191
కుప్పం - 9985403032 పలమనేరు - 9985403032
పుంగనూరు - 9985403204, పీలేరు - 9985403045
పుత్తూరు - 9985411598, శ్రీకాళహస్తి - 9985411596

CHANGE OF NAME
CHINTALA SUNEETHA W/o CHINTHALA VIJAYA NARASIMHA REDDY residing at # C Block, 3rd Floor 301, Amogya Willowtree Apartment, Upparapalli, Tirupati, A.P., changed my name as KALIKIRI SUNEETHA REDDY.
AJT - 10481

CHANGE OF NAME
I, BOYAPATI KAMALAKAR (Old Name), R/of H NO-16-106-3, Subhash Road, Madanapalle-517325, Annamayya Dist, AP. I have changed my name to BOYAPATI KAMALAKAR NAIDU (New Name).
AJT - 993

REALESTATE
స్మార్ట్ సిటీ తిరుపతి జిల్లా ప్రతి ఏరియాలో మీకు లాండ్స్, బైపాస్ కమర్షియల్ ప్లాట్స్, ఓపెన్ ప్లాట్స్ లీజ్ ఇవ్వబడును & మీ ప్లాట్స్ అమ్మించ బడును (చెర్లోపల్లి, మంగాపురం, చంద్రగిరి, తొండవాడ, రామానుజపల్లి, వేదాంతపురం, దిగురువాడ, రామాపురం, తనపల్లి, తిరుచానూరు, బ్రాహ్మణపట్టు, రేణిగుంట, ఎయిర్‌పోర్ట్, మంగళం, ఏర్పేడు) Cont. : 79974 61627
AJT - 6320

FOR SALE
తిరుపతి to బెంగళూరు హైవేకు పేరూరు దగ్గర వకులమాత ఆలయ సమీపంలో కర్ణ ఫ్యామిలీ రెస్టారెంట్ అమ్మబడును. సంప్రదించండి : 94411 39072.
AJT - 10475

బంగారం కొనబడును
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్ ట్రేడింగ్ చేయబడును.(రిటైర్డ్ పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ. సంప్ర: 7382114647
AJA- 176994

CHANGE OF NAME
★ I, Bheemineni Rajendra Naidu (old name) S/O B Ramanaidu, residing at D.NO.30-42/4, Kalyanapuram st colony, Cherlopalle, Puttur, Chittoor District, Andhra Pradesh-517583 changing my name from Bheemineni Rajendra Naidu (Old Name) to Bheemineni Rajendra Prasad for all purposes. AJH-10903

CHANGE OF NAME
I, MUPPALA MALLIKA (Old Name), R/of 21-13C, VPR Kandrika, RLY Koduru-516101, Annamayya Dist, AP. I have changed my name to SOMALARAJU MALLIKA (New Name).
AJT - 994

CHANGE OF NAME
I, MAKIREDDY RANGA SAMUDRAM DEVAPRASAD (Old Name) R/of H NO- 17-368-6-2-4, NVR Street, Madanapalle- 517325, Annamayya Dist, AP. I have changed my name to MAKI REDDY DEVAPRASAD (New Name).
AJT - 992

WANTED
తిరుపతిలో ప్రముఖ రెస్టారెంట్ (Tirupathi) నందు పని చేయుటకు Cashier and Stewards కావలెను. (Boys and Girls) Contact:99893 36736
AJT- 6343

WANTED
తిరుపతిలో ప్రముఖ హోటల్ నందు పనిచేయుటకు సౌత్ ఇండియన్ మాస్టర్స్, టిఫిన్ మాస్టర్స్, టీ మాస్టర్స్, మేనేజర్లు, సప్లయర్స్, క్లీనింగ్ స్టాఫ్ కావలెను సెల్ : 7093735578
AJT - 6349

WANTED
శ్రీకాళహస్తి శ్రీ గణేష్ ఏజెన్సీ నందు పనిచేయుటకు సేల్స్ బాయ్స్ మరియు గణేష్ ఎలక్ట్రికల్స్ వర్క్ షాపు నందు పనిచేయుటకు అనుభవం గల వర్కర్ & ఆటో డ్రైవర్ కావలెను. Cont. : 7780116773
AJT - 6336

FOR SALE
NEW FACTORY for Sale Aluminium Recycling Plant Srikalahasthi. 6 to NS Day Capacity in Trial Run Stage. Cell : 97019 37722, 97019 07722.
AJT - 3006

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్ CLASSIFIEDS

పాఠకులకు ముఖ్యగమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, బట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

జన చేతనం

మంగళవారం 7 మే 2024

క్వారీ లాక్కుని కరెంటు బిల్లూ కట్టకుండా..


జనార్ధన్‌నాయుడు

కర్ణాటక రాష్ట్రం కేజీఎఫ్‌కు చెందిన జనార్దన్ నాయుడికి పలమనేరు మండలం నెల్లిపట్ల వద్ద క్వారీ ఉంది. 2019లో ఎమ్మెల్యేగా గెలిచిన వెంకటేగౌడ దాన్ని ఆక్రమించుకున్నారు. 'అధికారాన్ని అడ్డం పెట్టుకుని, సీఎం జగన్ పేరు చెప్పుకొని నా క్వారీని వెంకటేగౌడ లాక్కున్నారు. అందులోని యంత్రాలు కొనుగోలు చేసినట్లు రూ.1.48 కోట్లకు అగ్రిమెంటు రాయించుకున్నారు. రూ.37 లక్షలు, రూ.5 లక్షలకు చెక్కులు ఇచ్చారు. రూ.37 లక్షల చెక్ బౌన్స్ అయింది. కేసు కోర్టులో నడుస్తోంది. రూ.5 లక్షల చెక్ కూడా బౌన్స్ అయింది. దీనికి సంబంధించి రూ.4 లక్షలు వేరేవాళ్ల ద్వారా సెటిల్ చేశారు. రూ.48 లక్షల కరెంటు బిల్లు బకాయి ఉందని నాకు నోటీసులు వస్తున్నాయి. న్యాయం కోసం కోర్టును ఆశ్రయించాను' అని జనార్దన్ నాయుడు ఆవేదన వ్యక్తంచేశారు.

పలమనేరు నియోజకవర్గానికి సరిహద్దు కర్ణాటక రాష్ట్రం. ఇసుక, మట్టి, ఎర్రచందనం, పశువుల కబేళాలు, బియ్యం.. అక్రమ రవాణాకు గేట్‌వేగా పలమనేరును మార్చేశారు. ఇందులో ప్రతి దానికీ వైసీపీ ఎమ్మెల్యే వెంకటేగౌడకు కచ్చితంగా వాటా ఇవ్వాల్సిందేనన్న ప్రచారం జోరుగా ఉంది. ఒక్క ఇసుక అక్రమ రవాణా కమీషన్లే ఈ ఐదేళ్లలో రూ.వంద కోట్ల వరకు ఉంటుందని విపక్షాలు అంటున్నాయి. గత ఎన్నికల సమయంలో ఆయన ఇచ్చిన పది హామీల్లో ఒక్కటీ అమలు చేయకుండా రికార్డు సృష్టించారు. అధికారంలో ఉండి.. మొదటిసారి ఎమ్మెల్యే అయినప్పుడే ఇలా వ్యవహరించిన వెంకటేగౌడ.. రెండోసారి గెలిస్తే నియోజకవర్గాన్ని ఇంకేం చేస్తారోనని అక్కడి ప్రజలు అంటున్నారు.

– చిత్తూరు, ఆంధ్రజ్యోతి

అవినీతి అనకొండ!



- ఇసుక, మట్టి, భూమి, క్వారీలను వదలరు
- అక్రమ రవాణా ఏదైనా కమీషన్లు చేరాల్సిందేనట
- పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ తీరుపై విమర్శలు
- ఒక్క హామీనీ నెరవేర్చని ఎమ్మెల్యేగా రికార్డు

మీకు మళ్లీ ఓటెందుకెయ్యాలి?



ఇసుక అక్రమ రవాణాలో రూ.వంద కోట్లు!

పెద్దపంజాణి మండలంలోని శంకర్రాయలపేట చెరువు (మాడీచెరువు), గంగవరం మండలంలోని దండపల్లి చెరువు, ఆయా మండలాల్లో ప్రవహించే కౌండిన్య నదీ పరివాహక ప్రాంతాల నుంచి పగటి పూట ఇసుకను తోడేసి కర్ణాటక సరిహద్దు ప్రాంతంలోని నాలుగు రోడ్ల వద్ద డంప్ చేస్తున్నారు. అక్కడి నుంచి రాత్రిళ్లు కర్ణాటకకు తరలిస్తారు. కర్ణాటకలో ఒక్కో టిప్పర్ రూ.60 వేలకు అమ్ముకుంటున్నారు. ఇలా నియోజకవర్గం నుంచీ కర్ణాటకకు అక్రమంగా ఇసుక రవాణా జరుగుతోంది. వీరంతా ఎమ్మెల్యే అనుచరులేనని ఆరోపణలున్నాయి. ఒక్కో టిప్పర్‌కు రూ.20 వేలు చొప్పున వీరు ఎమ్మెల్యేకి కప్పం కడతారని, తద్వారా ఐదేళ్లలో ఆయన రూ.వంద కోట్లు సంపాదించినట్లు విపక్షాలు ఆరోపిస్తున్నాయి. అలాగే, ఈ ప్రాంతం నుంచి పశువుల కబేలాలు, మట్టి, బియ్యం, ఎర్రచందనం వంటివి అక్రమ రవాణా నుంచీ ఎమ్మెల్యేకు కమీషన్లు అందుతున్నట్లు ప్రచారం జరుగుతోంది.


కర్ణాటక సరిహద్దు ప్రాంతం నాలుగు రోడ్ల సమీపంలో ఇసుక డంప్ – పలమనేరు కేటిల్ ఫాం వద్ద కౌండిన్య నదిలో ఇసుక తవ్వకాలు

ఇందిరమ్మ కాలనీలో పట్టాల అమ్మకం



పలమనేరు పట్టణ పరిధిలోని గంటావూరులో 2007లో అప్పటి సీఎం వైఎస్సార్ సుమారు 8 ఎకరాల్లో ఇందిరమ్మ కాలనీ ఏర్పాటుచేసి రెండు వేల మందికి పట్టాలిచ్చారు. అక్కడ సగం మంది నిర్మాణాలు చేపట్టకుండా వదిలేశారు. స్థానికంగా ఇద్దరు మండల స్థాయి మైనార్టీ నాయకులు ఆ కాలనీలో మకాం వేసి ఖాళీ స్థలాలకు ఫేక్ పట్టాల్ని తయారుచేసి అమ్ముకున్నారు. ఒక్కో పట్టాకు రూ.లక్ష నుంచి రూ.2 లక్షల వరకు వసూలు చేసి.. రూ.కోట్లలో వెనకేసుకున్నారు. ఇందులో ఎమ్మెల్యేకు కూడా వాటా వెళ్లినట్లు సమాచారం.

పెద్దఎత్తున గంజాయి, కర్ణాటక మద్యం

నియోజకవర్గంలో ఈ ఐదేళ్లలో గంజాయి లభ్యత, వాడకం విపరీతంగా పెరిగిపోయింది. పోలీసుల దాడుల్లో వందల కేజీల్లో గంజాయి దొరుకుతోంది. సమీపాన ఉన్న కర్ణాటక నుంచి మద్యం టెట్రా ప్యాకెట్లను తెచ్చుకుని వైసీపీ నాయకులు బెల్ట్ షాపుల్లో పెట్టి అమ్ముకుంటున్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోనూ ఈ మద్యం వ్యాపారం జోరుగా సాగుతోంది. రోజుకు రూ.2 లక్షలు, నెలకు రూ.60 లక్షల అక్రమ వ్యాపారం సాగుతున్నట్లు అంచనా. గంజాయి, మద్యం కారణంగా స్థానిక యువత పక్కదారి పడుతున్నారు.

స్థలం కనిపిస్తే కబ్జాకు యత్నం

నియోజకవర్గంలోని ఆయా ప్రాంతాల్లో ఎమ్మెల్యే అనుచరులు రూ.కోట్లు విలువ చేసే ప్రభుత్వ స్థలాల్ని కబ్జా చేసేందుకు ప్రయత్నించారు. ఎప్పటికప్పుడు టీడీపీ శ్రేణులు గుర్తించి అడ్డుకున్నారు. పలమనేరు జవిలి వీధిలో మత్స్య శాఖ స్థలాన్ని ఆక్రమించుకుని, తమ వారికి కేటాయించేందుకు ప్రయత్నించారు. దీనిని టీడీపీ శ్రేణులు అడ్డుకుని ప్రభుత్వ స్థలాన్ని కాపాడారు.

- మదనపల్లె రోడ్డులో టీడీపీ ప్రభుత్వం బీసీ భవన్‌కు కేటాయించిన స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించారు. మాజీ మంత్రి అమర్ సమక్షంలో తెలుగు తమ్ముళ్లు తిరగబడడంతో ఈ రోజు ఆ స్థలం మిగిలి ఉంది.
- వి.కోటలో ఉర్దూ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీ నిర్మాణానికి టీడీపీ కేటాయించిన రూ.కోట్ల విలువ చేసే స్థలాన్నీ కబ్జాకు యత్నించారు. టీడీపీ శ్రేణులు అడ్డుకోగా.. అమరనాథరెడ్డి కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో వారి ఆక్రమణ ఆగింది.
- గంగవరం మండలం మదనపల్లె ప్రధాన రహదారిలో ఇటీవల వైసీపీ నాయకులు అక్రమ పట్టాలతో రూ.కోట్ల విలువ చేసే స్థలాన్ని కొట్టేయాలని చూశారు. టీడీపీ నాయకుల చొరవ.. అధికారులకు ఫిర్యాదు చేయడంతో అది ప్రభుత్వ స్థలమంటూ బోర్డులు ఏర్పాటు చేశారు.


మత్స్యశాఖ స్థలాన్ని ఆక్రమించేందుకు తవ్వారిలా.. (ఫైల్ ఫొటో)

- పలమనేరు నడిబొడ్డున ఉన్న శివాలయ భూముల్ని బైరెడ్డిపల్లెకు చెందిన వైసీపీ నేత, అనుచరులు 99 ఏళ్లకు లీజుకు తీసుకున్నారు. ఇప్పుడు అక్కడ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించి అద్దెకు ఇచ్చారు.

మహిళా అధికారితో దురుసు ప్రవర్తన

వి.కోటలో కమర్షియల్ ట్యాక్స్ అధికారులు తనిఖీలు చేస్తుండగా, వైసీపీ నాయకులు గ్రానైట్ రాళ్లను సరఫరా చేశారు. ఆమె బిల్లులు అడిగితే ఇవ్వలేదు. అటుగా వెళ్తున్న ఎమ్మెల్యే కల్పించుకుని రాళ్ల వాహనాన్ని పంపాలని అడిగ్గా మహిళా అధికారి వినలేదు. దీంతో ఆమె పట్ల ఎమ్మెల్యే దురుసుగా ప్రవర్తించారు. ఆమె సిబ్బంది మీద దాడి చేశారు. ఆ మహిళా అధికారి ఎమ్మెల్యే మీద కేసు పెట్టేందుకు ప్రయత్నించగా, రాజీ చేశారు.

నిరుపేదలను పీడించారు

పలమనేరు పట్టణంలో ఎంబీటీ రోడ్డు పక్కన దశాబ్దాల కాలంగా పేదలు చిన్న చిన్న దుకాణాలు ఏర్పాటు చేసుకుని జీవిస్తున్నారు. వాటిని నిబంధనల పేరుతో తొలగించి తమ వారికి కట్టబెట్టేందుకు ఎమ్మెల్యే మనుషులు అధికారుల మీద ఒత్తిడి తెచ్చారు. దీంతో ఆ పేదలు రూ.లక్షలు ఖర్చు చేసి హైకోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకోవాల్సి వచ్చింది.

ముస్లిం మనోభావాలు దెబ్బతీసి..



పలమనేరులోని మర్కస్ మసీదుల రూముల్లో దశాబ్దాలుగా దుకాణాలున్నాయి. ఆ అద్దెలతో పట్టణంలోని ఏడు మసీదుల నిర్వహణ జరుగుతోంది. నిబంధనల పేరుతో అధికారుల్ని పంపించి ఆ రూముల్ని పడగొట్టేశారు. ట్రాఫిక్ లేని ఈ ఏరియాలో ఉన్న ఈ రూముల్ని గత ప్రభుత్వాలు పట్టించుకోలేదు. ఇప్పుడు ఇలా నోటీసులివ్వకుండా కొట్టేయడంతో ముస్లింలు అవమానంగా భావిస్తున్నారు.

→ మర్కస్ గదుల తొలగింపు (ఫైల్ ఫొటో)

1500 గోవుల్ని అమ్మేశారు!

దేశవాళీ ఆవుల సంతతి ఉత్పత్తి కోసం గత ప్రభుత్వం పలమనేరులో గోశాలను ఏర్పాటుచేసింది. సుమారు 1500కు పైగా గోవుల్ని ఇక్కడి పెట్టి.. వాటి పాలను టీటీడీకి ఇచ్చేందుకు రంగం సిద్ధం చేసింది. వైసీపీ వచ్చాక అక్కడి గోవుల్ని ప్రకృతి వ్యవసాయం పేరుతో రైతులకు ఉచితంగా అందిస్తున్నామని చెప్పి.. బయటి ప్రాంతాల రైతులకు అమ్ముకున్నట్లు ఆరోపణలున్నాయి. ఇప్పుడు షెడ్లన్నీ నిరుపయోగంగా ఉన్నాయి. చాలామంది ఉపాధి కోల్పోయారు.



అడవిని తలపిస్తున్న నగరవనం



పలమనేరు పట్టణవాసులు సాయంత్రం వేళ సేద తీరేందుకు టీడీపీ ప్రభుత్వం నగరవనాన్ని ఏర్పాటుచేసింది. టీడీపీకి మంచి పేరు వస్తుందన్న దురుద్దేశంతో దాని నిర్వహణను ఎమ్మెల్యే వెంకటేగౌడ గాలికొదిలేశారు. ఇప్పుడు అది అడవిని తలపిస్తోంది. పట్టణ ప్రజలకు ఆహ్లాదం లేకుండా పోయింది.

పలమనేరు ప్రజల చెవిలో వెంకటేగౌడ పూలు

ఎన్నికల ముందు ఇచ్చిన పది హామీల్లో ఒక్కదానినీ ఎమ్మెల్యే అమలు చేయకపోవడం.. కనీసం కదలిక కూడా లేకపోవడం ఓ రికార్డుగా విపక్షాలు వ్యాఖ్యానిస్తుంటాయి.

హామీ: పలమనేరును మాస్టర్ ప్లాన్ ద్వారా అభివృద్ధి చేస్తా.
అమలు తీరు: అలాంటిదేమీ జరగలేదు.
హామీ: పలమనేరులో ఇంటింటికి కొళాయి కనెక్షన్ ఇప్పిస్తా.
అమలు తీరు: ఐదేళ్లయినా పట్టించుకోలేదు.
హామీ: టమోటా రైతుల కోసం కోల్డు స్టోరేజ నిర్మిస్తాను.
అమలు తీరు: ఈ దిశగా ఒక అడుగూ పడలేదు.
హామీ: టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటుచేసి యువతకు ఉపాధి కల్పిస్తా.
అమలు తీరు: దీని అమలుకు ఏ మాత్రం చొరవ చూపలేదు.
హామీ: మూడు దశాబ్దాలుగా ఉన్న ఏనుగుల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తా.
అమలు తీరు: ఒక అడుగూ ముందుకు పడలేదు. పంటపొలాలపై ఏనుగుల దాడితో రైతులు విపరీతంగా నష్టపోతున్నారు.
హామీ: పట్టుగూళ్లు ఉత్పత్తి చేస్తున్న రైతులకు కిలోకు రూ.50 ప్రోత్సాహకంగా ఇప్పిస్తాను. మూతపడిన పట్టు రీలింగ్ కేంద్రాన్ని పునఃప్రారంభిస్తాను.
అమలు తీరు: ఈ హామీనే మరచిపోయారు.



హామీ: పలమనేరు పట్టణానికి ఆనుకొనే ఉన్న పెద్దచెరువులో మురుగునీరు చేరకుండా మళ్లించి అభివృద్ధి చేస్తా.
అమలు తీరు: ఆ దిశగా ఎలాంటి చర్యలూ చేపట్టలేదు.

హామీ: బైరెడ్డిపల్లెలోని కైగల్ నది వద్ద రిజర్వాయర్ నిర్మిస్తాను.
అమలు తీరు: ప్రాజెక్టు ఊసే లేదు.
హామీ: హంద్రీనీవా జలాలను పలమనేరుకు తీసుకొచ్చి తాగు, సాగు నీటి సమస్య లేకుండా చేస్తాను. **అమలు తీరు:** ఈ దిశగా ఏ పనీ జరగలేదు.

హామీ: పలమనేరు సమీపంలోని కాలువపల్లి వద్ద వైఎస్సార్ జలాశయానికి అనుబంధంగా గంగన్న శిరస్సు ప్రాజెక్టు నిర్మిస్తాను. తద్వారా పట్టణ ప్రజలకు తాగు నీటి సమస్యే లేకుండా చేస్తాను.
అమలు తీరు: అబ్బే.. దీన్ని పట్టించుకోలేదు.

కరోనా సమయంలోనూ పబ్లిసిటీ పిచ్చి

కరోనా లాక్‌డౌన్ సమయంలో వి.కోట మండలం భారత్‌నగర్‌లో ఓ బ్రిడ్జిని నిర్మించగా, ఎమ్మెల్యే పెద్దఎత్తున జనాలతో కలిసి ప్రారంభోత్సవం చేశారు. కరోనా కారణంగా ప్రజలు బయటికి రాకూడదని నిబంధన ఉన్నా లెక్కచేయకుండా ప్రారంభించడంతో మీడియాలో కథనాలు వచ్చాయి. దీంతో ఎమ్మెల్యే మళ్లీ ఆ ప్రాంతానికి వచ్చి హంగామా చేసి, మీడియా వాళ్లను దారుణంగా తిట్టారు. జాతీయ స్థాయిలో ఈయన తీరు గురించి మీడియా తప్పు పట్టింది.

మోసం గురూ

- విద్యుత్ సబ్ స్టేషన్లు, ఆస్పత్రులు, వెలుగు కార్యాలయాలు, మున్సిపాలిటీల్లో చిన్నపాటి ఉద్యోగాలిప్పిస్తామని వైసీపీ ద్వితీయ శ్రేణి నాయకులు కొందరు యువత నుంచి డబ్బులు వసూలు చేశారు. ఎవరికీ ఉద్యోగాలు ఇవ్వలేదు. ఎవరైనా నిలదీస్తే ఎమ్మెల్యే పేరు చెప్పి దబాయించేశారు.
- వి.కోట మండలానికి చెందిన ఎమ్మెల్యే అనుచరుల్లోని ఇద్దరు నాయకులు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల పేరుతో గ్రానైట్ వాహనాల నుంచి అక్రమ వసూళ్లకు పాల్పడ్డారన్న ఆరోపణలున్నాయి.
- ఇటీవల పుంగనూరులో ఆర్టీసీ డిపోను ఏర్పాటు చేసి, పలమనేరు డిపో నుంచి చాలా బస్సుల్ని అక్కడికి తరలించేశారు. అయినా ఎమ్మెల్యే ప్రేక్షక పాత్ర పోషించారే తప్ప ఏం చేయలేకపోయారు.
- బైరెడ్డిపల్లె మండలానికి చెందిన ఎంపీటీసీ, ఎమ్మెల్యే అనుచరుడు అభినవ్ ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పోలీసులకు పట్టుబడ్డారు.
- అలాగే ఆలపల్లి సర్పంచి రమణారెడ్డి నుంచి అగస్తీ పెట్రోల్ బంకు వద్ద రూ.3.50 లక్షల కర్ణాటక మద్యాన్ని ఎన్నికల స్క్వాడ్ స్వాధీనం చేసుకున్నారు.
- రైతుల కోసం గత ప్రభుత్వం పలమనేరు కేటిల్ ఫాం వద్ద రైతు శిక్షణా కేంద్రం- వసతి గృహాన్ని రూ.89 లక్షలతో ఏర్పాటుచేసింది. ఇప్పుడు దాన్ని పట్టించుకునే వారే లేరు.

● ఇంటి పోరు
బావ, మరదలు 'సై'




గంగాధరనెల్లూరు నియోజకవర్గం అసెంబ్లీ బరిలో మరదలుతో బావ పోటీ పడుతున్నారు. డిప్యూటీ సీఎం నారాయణస్వామి కుమార్తె కృపాలక్ష్మి వైసీపీ నుంచి పోటీలో ఉండగా, ఆయన మేనల్లుడు రమేష్‌బాబు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. కొంత కాలం కిందటి దాకా వీరంతా ఒక గూటి పక్షులే. ఏమైందో ఏమోగానీ మేనమామతో విభేదించిన రమేష్‌బాబు వైసీపీని వీడి వెళ్లిపోయారు. మామ మీద అనేక ఆరోపణలు కూడా చేశారు. ఆ తర్వాత కాంగ్రెస్ టికెట్ తెచ్చుకుని మరదలును సవాల్ చేస్తున్నారు. ఇంకో విశేషం ఏమిటంటే జీడీ నెల్లూరు నుంచి తలపడుతున్న టీడీపీ అభ్యర్థి డాక్టర్ థామస్ సహా ముగ్గురిదీ కార్వేటినగరం సొంత మండలం కావడం.

– వెదురుకుప్పం

చిత్తూరు అసెంబ్లీ ఓటర్లు
1955లో 59,073.. 2024లో 2,00,822

● మీకు తెలుసా?

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 1955లో ఏర్పడిన చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గంలో 59,073 మంది ఓటర్లు ఉన్నారు. ఈ 69 ఏళ్ల చరిత్రలో 14 సార్లు ఎన్నికలు జరిగాయి. తాజాగా 15వ సారి (మే 13న) జరగనున్న ఎన్నికల్లో ప్రస్తుత ఓటర్ల సంఖ్య 2,00,822కి చేరింది. 1972 తర్వాత నుంచి లభ్యమైన ఓటర్ల వివరాల్లో పురుషులే 1999వరకు ఎక్కువగా ఉండగా, ఆ తర్వాత 2004 నుంచి మహిళా ఓటర్ల ప్రభంజనం మొదలైంది.

– చిత్తూరు కలెక్టరేట్

నా ఎన్నికల ఖర్చు రూ.3500

● మా రోజుల్లో..



పలమనేరు నుంచి 1967లో స్వతంత్రపార్టీ అభ్యర్థిగా పోటీ చేసినప్పుడు నా ఎన్నికల ఖర్చు.. అక్షరాలా 3500 రూపాయలు అని స్వాతంత్ర్య సమరయోధుడు టి.సి. రాజన్ గుర్తు చేసుకున్నారు. 'అప్పట్లో నామినేషన్ కోసం రూ.250 డిపాజిట్టును నా సోదరుడే చెల్లించాడు. అప్పట్లో ఎన్నికల ప్రచారానికి వెళ్లిన సందర్భంగా పార్టీపైన అభిమానం ఉన్నవారు.. నా పరిచయస్తులు, మోతుబరి రైతులు విరాళాలు ఇచ్చారు. ఆ మొత్తమే రూ.3500. ఈ మొత్తం కూడా ప్రచారానికి వెళ్లినప్పుడు నాతో వచ్చే వారికి కొన్ని చోట్ల భోజన ఖర్చులు, టీ ఖర్చులకు ఖర్చు చేశా. ఆనాడు ప్రజలు నీతికి నిజాయితీకి, సేవాదృక్పథం ఉన్న వారికి ప్రాధాన్యం ఇచ్చేవారు. నేడు కులాలు, ప్రాంతాలు, మతాలు, వర్గాలుగా విడిపోయి.. అభ్యర్థుల డబ్బులకు ప్రజలు ఓట్లు వేసే పరిస్థితి వచ్చింది. అందువల్లే ప్రజాస్వామ్యానికి మనుగడ లేకుండా పోతోంది' అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

– పలమనేరు

భువనేశ్వరి పర్యటనను విజయవంతం చేయండి

కుప్పం, మే 6: నారా భువనేశ్వరి పర్యటనను విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ కోరారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంగళ, బుధవారాలలో శాంతిపురం, రామకుప్పం, కుప్పం మండలాల్లో పర్యటించనున్నట్లు తెలిపారు. మంగళవారం సాయంత్రం 7 గంటలకు శాంతిపురం మండలం అనికెర క్రాస్ వద్ద నుంచి మొదలయ్యే భువనేశ్వరి రోడ్‌షో పర్యటన బుధవారం కుప్పం పురపాలక సంఘం తంబిగానిపల్లెతో ముగుస్తుందని తెలిపారు. రోడ్‌షోలో ప్రజలతో మాట్లాడుతారని, వారి కష్టసుఖాలు అడిగి తెలసుకుంటారని అన్నారు.

నాయీబ్రాహ్మణులకు టీడీపీతోనే న్యాయం



రాజీవ్ కాలనీలో ప్రచారం చేస్తున్న రాజ్‌కుమార్; శాంతారాం తదితరులు

కుప్పం, మే 6: నాయీ బ్రాహ్మణులకు టీడీపీతోనే న్యాయం జరుగుతుందని ఆ పార్టీ కుప్పం మున్సిపల్ అధ్యక్షుడు రాజ్‌కుమార్, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి రాష్ట్ర అధ్యక్షుడు వైద్యం శాంతారాం అన్నారు. మున్సిపాలిటీలోని రాజీవ్ నగర్ కాలనీలోని నాయీ బ్రాహ్మణులను సోమవారం వారు కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

● **కుప్పం రూరల్‌లో:** కుప్పం మండలం మంకలదొడ్డి పంచాయతీ ములకలపల్లె గ్రామంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్, ఏవీరవి, బీసీ సెల్ అధ్యక్షుడు మురళితో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఖాయమని, కుప్పం ప్రజలకు మళ్లీ మంచి రోజులు రానున్నాయని తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో యూనిట్ ఇన్‌చార్జిలు వొళ్లెప్ప, పళణి, మురుగస్, కనకరాజ్, మునిరాజు, మునెప్ప, మురళి పాల్గొన్నారు.

అభివృద్ధి కోసం టీడీపీని ఆదరించండి



బల్లలో ఇంటింటా ప్రచారంలో టీడీపీ నేతలు

రామకుప్పం, మే 6: అభివృద్ధి కోసం టీడీపీని ఆదరించాలని ఆ పార్టీ నాయకులు కోరారు. సోమవారం రామకుప్పంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం చేపట్టారు. బల్ల పంచాయతీలో ఎస్సీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మునస్వామి, బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పత్ర నారాయణాచారి, తెలుగురైతు కార్యనిర్వాహక కార్యదర్శి నాగభూషణం, మాజీ వైస్ ఎంపీపీ చిన్నికృష్ణ, బందార్లపల్లె పంచాయతీలో పార్టీ మండల అధ్యక్షుడు ఆనందరెడ్డి, రామకుప్పం పంచాయతీలో మాజీ ఎంపీపీ ఆంజినేయరెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. దౌర్జన్యాలు పోవాలంటే వైసీపీ పోవాలని తెలియజేశారు.

టీడీపీలో చేరిన వైసీపీ యువనేతలు



అఫ్జల్, తాసీఫ్‌లను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఆంజినేయరెడ్డి

రామకుప్పం, మే 6: రామకుప్పానికి చెందిన వైసీపీ యువనేతలు అఫ్జల్, తాసీఫ్‌లు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. మాజీ ఎంపీపీ ఆంజినేయరెడ్డి, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ సీతాపతిలు వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా ఉన్న ముస్లిం హక్కుల పరిరక్షణ కోసం టీడీపీ కృషి చేస్తోందన్నారు. చంద్రబాబు ముస్లింలకు రంజాన్‌తోఫా, షాదీముబారక్, మైనారిటీ కార్పొరేషన్ ద్వారా యువతకు రుణాలు, కట్టుమిషన్లు అందించారని గుర్తుచేశారు. షాదీఖానాలు నిర్మించారని, ఇమామ్, మౌజమ్‌లకు గౌరవ వేతనాలు అందించారని వివరించారు. వీటిని వైసీపీ ప్రభుత్వం పూర్తిగా దూరం చేసిందన్నారు. ముస్లింలు ఈ వాస్తవాలను గుర్తించి టీడీపీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జి మహ్మద్‌రఫీ, నాయకులు బాలరాజు, సుబ్రీ, మంజునాథ్, టీవీరవి, సాగర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, పద్మమ్మ పాల్గొన్నారు.

మారెమ్మకు ప్రత్యేక పూజలు



పలమనేరు, మే6 : పలమనేరులో ఈ నెల 20, 21, 22 తేదీల్లో జరిగే గంగజాతర నిర్వహణ కోసం సోమవారం రాత్రి గంగచాటు నిర్వహించారు. ఇందుకోసం సంప్రదాయం ప్రకారం గంగమ్మగుడి నుంచి ప్రత్యేక పూజా సామగ్రిని ఆలయ కార్యనిర్వాహణ అధికారి సుధాకర్, పూజారి మారెమ్మ ఆలయానికి సమర్పించారు. తర్వాత అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

ఘనంగా శ్రీరామ కోటి

రామకుప్పం, ఏప్రిల్ 6: రామకుప్పం మండలం రాజుపేట గ్రామంలో శ్రీరామ కోటి ఘనంగా నిర్వహించారు. ఆది, సోమవారాల్లో కార్యక్రమం నిర్వహించారు. స్థానిక వేణుగోపాల స్వామి దేవస్థానంలో శ్రీరామ కోటి కార్యక్రమం ప్రజల సహకారంతో వైభవంగా సాగింది. శ్రీరామ కీర్తనలు ఆలపించారు. ఉదయం స్వామి వారికి అభిషేకం, అర్చన పూజలు చేపట్టారు. వివిధ రకాల పూలతో ఆలయాన్ని సుందరంగా అలంకరించారు. దాతల సహకారంతో అన్నదానం చేశారు.

స్పెషల్ పోలీసు అబ్జర్వర్‌ను కలిసిన కలెక్టర్

చిత్తూరు, మే 6: ఎన్నికల సంఘం జిల్లాకు నియమించిన రాష్ట్ర స్పెషల్ పోలీసు అబ్జర్వర్ దీపక్ మిశ్రా సోమవారం చిత్తూరుకు చేరుకున్నారు. ఆయన్ను కలెక్టర్ షన్మోహన్ ఓ హోటల్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించారు. కలెక్టర్‌తోపాటు ఎన్నికల పరిశీలకులు కైలాష్‌వాంఖడే, శంకర్‌ప్రసాద్‌శర్మ ఉన్నారు.

తృటిలో తప్పిన ప్రమాదం

విజయపురం, మే 6: జంబాడ - పాతార్కాడు మార్గంలో సోమవారం విద్యుత్ స్తంభం నేలకొరిగి తీగలు మండుకున్నాయి. చిన్న జంబాడ వద్దనున్న కోరాప్యాక్ ఫ్యాక్టరీ లారీ విద్యుత్ లైన్‌కు తగలడంతో స్తంభం నేలకొరిగి లైన్లు కలవడంతో ప్రమాదం సంభవించింది. గ్రామస్తులు ట్రాన్స్‌కో ఏఈ చంద్రబాబుకు సమాచారం అందించి విద్యుత్ నిలుపుదల చేయడంతో ప్రమాదం తప్పింది.

నిరసనలు, ర్యాలీలకు ఎలా అనుమతిస్తారు?

● మీడియా సమావేశంలో ఎస్సీ నాయకులు

గుడిపాల, మే 6: ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నప్పుడు ర్యాలీలు, నిరసనలకు ఎలా అనుమతిస్తారని చిత్తూరు పార్లమెంటు ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు పీటర్, మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రమేష్ చల్లా, మండల టీడీపీ ఉపాధ్యక్షుడు అనిల్‌కుమార్ అన్నారు. సోమవారం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్ ఎస్సీలను కించపరిచేలా మాట్లాడారని, అందుకు నిరసన ర్యాలీ చేయడానికి వైసీపీ నాయకులకు ఎస్ఐ ఎలా అనుమతిస్తారని ప్రశ్నించారు. ఎస్ఐపై ఈసీకి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో జాని, బల్లయ్య, దేవ, హాలిడే, టీడీపీ నాయకులు గోవింద గౌడ్, నాగరాజ్ యాదవ్, బాలసుబ్రహ్మణ్యం యాదవ్, సుధాకర్ యాదవ్, రాధాకృష్ణ, పృథ్వీ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

పలమనేరు
కుప్పం/పుంగనూరు

వెబ్ కెమెరాలతో పోలింగ్ నిర్వహించాలి

రామకుప్పం, మే 6: కుప్పం నియోజకవర్గంలోని సమస్యాత్మక గ్రామాల్లో వెబ్ కెమెరాల పర్యవేక్షణలో పోలింగ్ నిర్వహించాలని టీడీపీ ఎస్సీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మునస్వామి, బీసీసెల్ కార్యనిర్వాహకకార్యదర్శి పత్ర నారాయణాచారి, తెలుగురైతు కార్యనిర్వాహక కార్యదర్శి నాగభూషణం ఎన్నికల కమిషన్‌ను కోరారు. సోమవారం వారు విలేకర్లతో మాట్లాడుతూ పోలింగ్ రోజు అధికార పార్టీ శ్రేణులు దౌర్జన్యాలకు పాల్పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అటవీ సమీప గ్రామాలు, సరిహద్దు గ్రామాల్లో పోలీస్ పెట్రోలింగ్ నిరంతరం జరగాలన్నారు. సారా, గంజాయి విక్రయాలను అడ్డుకోవాలని కోరారు.



విలేకర్లతో మాట్లాడుతున్న మునస్వామి తదితరులు

పోలింగ్ ప్రశాంతం



పుంగనూరులో ఓటు వేసేందుకు వెళుతున్న వైద్యసిబ్బంది

కుప్పం, మే 6: ఫెసిలిటేషన్ కేంద్రమైన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ సోమవారం ప్రశాంతంగా సాగింది. కుప్పం నియోజకవర్గానికి సంబంధించి ఆది, సోమవారాలలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా 79 శాతం పోలింగ్ జరిగింది. మొత్తం 1566 మంది ఉద్యోగులకుగాను 1234 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు నియోజకవర్గ ఎన్నికల అధికారి జి.శ్రీనివాసులు తెలిపారు. ఇందులో రెండవ రోజైన సోమవారం 658 మందికి 514 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేశారు. ఆదివారం 908 మందికి 720 మంది ఓటును సద్వినియోగం చేసుకున్నారు. కాగా గుడుపల్లె ఎంపీపీ వరలక్ష్మి, అధికారులు గమనించేలోగా ఫెసిలిటేషన్ కేంద్రంలోకి వెళ్లిపోవడాన్ని టీడీపీ శ్రేణులు నిలదీశాయి. అయితే పోలీసులు కలుగజేసుకుని ఆమెను అప్పటికప్పుడే వెలుపలికి పంపించేయడంతో తర్వాత ప్రశాంతంగా పోలింగ్ సాగింది. తెలుగుదేశం పార్టీ తరపున ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, వైసీపీ తరపున ఎమ్మెల్సీ భరత్‌ల పర్యవేక్షణలో ఆయా పార్టీల కార్యకర్తలు పోలింగ్ కేంద్రానికి వంద మీటర్లకు ఆవల నిలబడి ప్రచారం చేశారు. టీడీపీ ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ల ప్రసాదరావు కుమారుడు రాధే కుప్పం ఫెసిలిటేషన్ కేంద్రం వద్దకు వచ్చి ఓటింగ్ సరళిని పరిశీలించారు.

నేడు, రేపు కూడా:

పోస్టల్ బ్యాలెట్‌లో పాల్గొనకుండా మిగిలిపోయిన ఉద్యోగులు మంగళ, బుధ వారాలలో కూడా తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని నియోజకవర్గ ఎన్నికల అధికారి జి.శ్రీనివాసులు తెలిపారు. కుప్పం తహసీల్దారు కార్యాలయంలో ఓటింగ్ కోసం కౌంటర్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అలాగే ఇంకా పోస్టల్ బ్యాలెట్ పొందని వారు సైతం ఈ రెండు రోజుల్లో దరఖాస్తు చేసుకుని తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవచ్చని తెలిపారు.

పుంగనూరు: పుంగనూరులోజూఇ పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రశాంతంగా జరిగింది. స్థానిక బసవరాజ ప్రభుత్వ హైస్కూల్బాలుర నాలుగు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా 778మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 2286 మందికి గాను సోమవారం నాటికి మొత్తం 2008మంది ఓటుహక్కును వినియో గించుకున్నట్లు రిటర్నింగ్ అధికారి వై.మధుసూదన్‌రెడ్డి తెలియజేశారు. 8వ తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రం కొనసాగుతుందన్నారు. నడవలేనివారు, వృద్ధాప్యంలోని వారు 61 ఓట్లు ఉండగా ముగ్గురు చనిపోగా ఒకరు బెంగళూరుకు వెళ్లడంతో 57 మంది ఓటు హక్కు వినియోగించుకున్నట్లు ఆర్వో తెలిపారు.

పలమనేరు: పలమనేరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పోస్టల్ బ్యాలెట్ కేంద్రంలో పోలింగ్ ప్రశాంతంగా సాగింది. మధ్యాహ్నం ఎండ వేడిమికి ఓటర్లు చాలా మందకొడిగా పోలింగ్ కేంద్రానికి వచ్చినా సాయంత్రం మూడుగంటల పైన అధికసంఖ్యలో ఓటర్లు పోలింగ్ కేంద్రానికి వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

భూహక్కు చట్టంతో భూమి కోల్పోయే ప్రమాదం





అమరనాథరెడ్డి సమక్షంలో టీడీపీలో చేరుతున్న వీ.కోట, గంగవరం మండలాల నాయకులు

గంగవరం, మే 6: భూహక్కు చట్టంతో రైతులు తమ భూములపై హక్కులు కోల్పోయే ప్రమాదం ఉందని మాజీ మంత్రి అమరనాథరెడ్డి హెచ్చరించారు. సోమవారం మండలంలోని చౌడిరెడ్డిపల్లె, పెద్దఉగిని గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైసీపీకి ఓటేస్తే మన భూములపై మనం హక్కును కోల్పోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. మండల అధ్యక్షులు సోమశేఖర్ గౌడు, విజయ భాస్కర్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, ప్రతాప్‌కుమార్‌రెడ్డి, హరిబాబు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

పలమనేరు: ఎమ్మెల్యేగా అమరనాథరెడ్డిని, ఎంపీగా దగ్గుమల్ల ప్రసాదరావులను గెలిపించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు గంటావూరులో ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ నాయకులు హరిక్రిష్ణ మాదిగ, నరేంద్ర, నాని, చిన్నబ్బ, జానకమ్మ, శోభ, సంతోష్, మధు పాల్గొన్నారు.

వి.కోట: పట్టణంలోని మసీదువీధిలో స్థానిక టీడీపీ నేతలతో కలసి మాజీ మంత్రి అమరనాథరెడ్డి ముమ్మర ప్రచారం చేశారు. కూటమిలో ఉన్నా ముస్లింలకు ఎలాంటి కష్టం రానివ్వబోమని స్పష్టం చేశారు. హత్యా రాజకీయాలు మనకు అవసరం లేదని తెలియజేశారు. ప్రశాంత జీవనం కోసం టీడీపీని గెలిపించాలని కోరారు. ● ముదరందొడ్డి మాజీ సర్పంచ్ చంద్రశేఖర్, మాజీ ఎంపీటీసీ సదాశివరెడ్డి, పట్టణానికి చెందిన శివాచ్చారి, పలువురు మైనారిటీ నాయకులు అమరనాథరెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. అలాగే పట్టణానికి చెందిన మైనారిటీ నేతలు సయ్యద్ సలాం, అబ్బుల్‌బారీ, సలాం బాష, గౌస్ సాహెబ్ కుటుంబాలను కలసి తమకు మద్దతు ఇవ్వాలని అమరనాథరెడ్డి కోరారు. ● బంగ్లాచేను, మసీదువీధి, నెహ్రూవీధి, బాపూజీ వీధిలో టీడీపీ నాయకులు ముమ్మర ప్రచారం చేపట్టారు.

బైరెడ్డిపల్లె: మండలంలోని బెల్లంమడుగు గ్రామంలో మాజీ మంత్రి అమరనాథరెడ్డి ప్రచారం చేశారు. టీడీపీ మండలాధ్యక్షుడు కిశోర్‌గౌడు, ప్రధాన కార్యదర్శి సుబ్రమణ్యంశెట్టి పాల్గొన్నారు. ● బేలుపల్లెలోనూ టీడీపీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

పేదరికం లేని సమాజ స్థాపనే బాబు ధ్యేయం



టీడీపీలో చేరిన కడపల్లె, ఎంకేపురం గ్రామస్తులు

శాంతిపురం, మే 6 : పేదరికం లేని సమాజ స్థాపనే చంద్రబాబు ధ్యేయమని ఎమ్మెల్సీ కం చర్ల శ్రీకాంత్, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీని వాసులు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సురేష్‌బాబు, మండల పార్టీ అధ్యక్షుడు భాష్యం విశ్వనాథనాయుడు అన్నారు. సోమ వారం మండల పరిధిలోని కడపల్లె గ్రామంలో ప్రచారం నిర్వహిం చారు. ప్రతి ఇంటికీ వెళ్లి కూటమి మేని ఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రతి మహిళకూ రెండు ఆవులను సబ్సిడీపై అంది స్తామన్నారు. స్థానిక మహిళలు నీటి సమ స్యను వారి దృష్టికి తీసుకురావడంతో అధి కారంలోకి రాగానే వెంటనే పరిష్కరి స్తామని హామీ నిచ్చారు. అనంతరం ఇటీవల పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్న 121 పెద్దూరు గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు కె.చంద్రశేఖర్‌రెడ్డితో గౌనివారి శ్రీనివాసులు మాట్లాడారు. బాబు కోసం ఎన్నికల్లో పనిచేయాలని కోరారు. దీంతో ఆయన ప్రచారానికి సిద్ధమయ్యారు. కడపల్లె గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు శ్యామప్ప, సత్యరాజ్, పోడుచేన్లు గ్రామానికి చెందిన కుమార్, శశికుమార్‌తో పాటు మరో 20 కుటుంబాలు దొరస్వామి, కుట్టెప్ప, శ్రీకాంత్, సంతోష్ సహకారంతో టీడీపీ తీర్థం పుచ్చుకున్నాయి. అలాగే ఎంకేపురం గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు శివ, టీడీపీ సీనియర్ నాయకుడు ఉయ్యాల జయరామిరెడ్డి సహకారంతో టీడీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు కోళ్ల వెంకటేష్, పెద్దన్న, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

నైతిక విలువలపై ఉచిత వేసవి శిక్షణ

గంగవరం, మే 6: పాఠశాల విద్యార్థులకు నైతిక విలువలపై ఉచిత శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు తులసీనాథం నాయుడు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. రోజూ ఉదయం 9 నుంచి 11గంటల వరకు పద్యం, కథ, మాట, ఆటల ద్వారా తరగతులు నిర్వహిస్తామని తెలియజేశారు. ఆసక్తిగల వారు ఈ నెల 11వ తేదీలోపు వారి పేర్లను నమోదు చేసుకోవాలని, వివరాలకు 9346249011 నెంబరును సంప్రదిం చాలని కోరారు.

వైసీపీ నుంచి టీడీపీలోకి వలస



టీడీపీలోకి చేరిన వైసీపీ నాయకులు

రామకుప్పం, మే 6: రామకుప్పం మండలంలోని మణీంద్రం పంచాయతీ మణీంద్రం ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ పురుషోత్తం రెడ్డి, కృష్ణాపురం మాజీ డీలర్ జైరామ్ వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలో చేరారు. మండల అధ్యక్షులు ఆనందరెడ్డి పలు నేతల సమక్షంలో వీరు చేరారు. వారికి పార్టీ కండువా కప్పి టీడీపీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు నందారెడ్డి, శ్రీరాములరెడ్డి, భానుమూర్తి, రమేష్‌రెడ్డి, వెంకటరమణ, ఆర్ నాగరాజు, మంజునాథ్, అప్పయ్యరెడ్డి, భాస్కర్, చిరంజీవి, జనసేననేతలు హరిష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కూటమితోనే పేదలకు సంక్షేమ ఫలాలు



మొరసనపల్లెలో ప్రచారం చేస్తున్న జనసేన నాయకులు

శాతిపురం, మే 6 : కూటమి అధికారంలోకి వస్తేనే పేదలకు సంక్షేమ ఫలాలు సక్రమంగా అందుతా యని జనసేన నాయకులు అన్నారు. సోమవారం మండల పరిధిలోని మొరసనపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో వారు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ● మండలంలోని సొన్నేగానిపల్లె, మఠం, దండికుప్పం, కొలమడుగు, శివరామపురం, ఎంకేపురం, రేగడదిన్నెపల్లె, కెనమాకులపల్లె, రాళ్లబూదుగూరు, అబకలదొడ్డి, గుంజార్లపల్లె, కోనేరుకుప్పం, 121పెద్దూరు, 64పెద్దూరు, సీ.బండపల్లె, కర్లగట్ట, కడపల్లె, నడింపల్లె, తుమ్మిశి తదితర గ్రామ పంచాయతీలోని గ్రామాల్లో టీడీపీ నాయకులు ముమ్మర ప్రచారం నిర్వహించారు. బాబును గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు విశ్వనాథ్‌నాయుడు, మాజీ ఎంపీపీ ఉదయకుమార్, క్లస్టర్ ఇన్‌చార్జిలు విజయరామిరెడ్డి, చంద్రశేఖర్, యూనిట్ ఇన్‌చార్జిలు ఆర్ఎస్ మణి, ఎల్ జయరామిరెడ్డి, బాలు, మునిరెడ్డి, భాస్కర్, ఆంజనేయరెడ్డి, పెద్దన్న, రుద్రప్ప, ప్రకాష్, నారాయణస్వామి, గోపాల్, రమేష్‌రెడ్డి, నారాయణరెడ్డి, ఏఎంసీ నాగరాజు, నాగభూషణంరెడ్డి, మహిళ నేతలు శ్యామల, అనుసూయ, రూప, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శివ పార్వతుల కుంభాభిషేకం



సోమల, మే 6: సోమలలో కొలువుదీరిన స్వయంభేశ్వ రస్వామి ఆలయ ఉత్సవాల నేపథ్యంలో సోమవారం శివపార్వతులకు కుంభాభిషేకం ఘనంగా నిర్వహించారు. ఆలయాన్ని పచ్చని తోరణాలు, విద్యుత్ దీపాలతో అలంకరించారు. 101 బిందెలతో శాస్త్రోక్తంగా జలాభిషేకం నిర్వహించారు. హోమాలు జరిపించారు. ఉత్సవ మూర్తులను సుందరంగా అలంకరించి వేదమంత్రాల నడుమ శివపార్వతుల కల్యాణం వైభవంగా జరిపించారు. సోమల, చెన్నయ్యగారిపల్లె, దిడ్డివారిపల్లె, అడుసుపల్లె, కరకమంద తదితర గ్రామాల ప్రజలు తరలివచ్చారు. రాత్రి పుష్ప పల్లకీలో ఉత్సవమూర్తులను పట్టణ పురవీధుల్లో ఊరేగించారు. భక్తులకు అన్నదానం చేశారు.

ఆర్టీసీలో ప్రయాణిస్తే ప్రోత్సాహకాలు



ప్రయాణికులకు బహుమతులు అందజేస్తున్న డిపో మేనేజర్ సుధాకరయ్య

పుంగనూరు రూరల్, మే 6: ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తే ప్రోత్సాహక బహుమతులు అందజేయనున్నట్లు పుంగనూరు ఆర్టీసీ డిపో మేనేజర్ సుధాకరయ్య తెలిపారు. సోమవారం ఆర్టీసీ డిపో ఆవరణలో ప్రయాణికులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. పుంగనూరు- రాయచోటి, పుంగనూరు - మేటిమంద, పుంగనూరు- ములబాగళ్ మార్గాల్లో ప్రయాణించి లక్కీడిప్‌లో విజేతలుగా నిలిచిన శాంత, అహ్మద్‌బాషా, పద్మావతి, మణి, శివకుమార్, నాగభూషణం, మీనాక్షిలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధి కారులు సంధ్య, రాధాకృష్ణ పాల్గొన్నారు.

ప్రశాంతంగా హోమ్ ఓటింగ్



శాంతిపురం మండలం సంతూరు గ్రామంలో ఓటు వేస్తున్న వృద్ధురాలు



బూరగపల్లెలో ఓటింగ్ వినియోగించుకుంటున్న వృద్ధురాలు కృష్ణమ్మ

శాంతిపురం, మే 6: శాంతిపురం మండలంలో సోమవారం జరిగిన హోమ్ ఓటింగ్ ప్రశాంతంగా జరిగింది. మండలంలో 27 మంది వృద్ధులు, వికలాంగులు హోమ్ ఓటింగ్‌కు ఎన్నికల కమిషన్ అవ కాశం కల్పించింది. అధికారులు ఇంటి వద్దకే వెళ్లి కుటుంబ సభ్యుల సహకారంతో వృద్ధులతో, దివ్యాంగులతో ఓటు వేయించారు. మండలంలో 27 మందికి గాను 15 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. బ్యాలెట్ బాక్స్‌లను అధికారులు కుప్పం స్ట్రాంగ్ రూమ్‌కు తరలించారు. మిగిలిన వారితో మంగళవారం ఓటు వేయించనున్నట్లు అధికారులు తెలిపారు.

చౌడేపల్లె: చౌడేపల్లె మండలంలో 9 మంది వయో వృద్ధులు హోమ్ ఓటింగ్‌ను వినియోగించుకున్నట్లు పీవో గోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. దిగువపల్లెలో 4, కాటిపేరిలో 1, బూరగపల్లెలో 2, 29ఏ చింతమాకులపల్లెలో 1, గడ్డంవారిపల్లె పంచాయతీలో 1 కలిపి మొత్తం 9 మంది వయోవృద్ధులు, దివ్యాంగులు మొబైల్ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆయన వెంట కేంద్ర బలగాలు, ఏపీవో విజకుమార్, అబ్జర్వర్ గోవర్దన్‌రెడ్డి, ఫొటోగ్రాఫర్ ప్రసాద్, వీఆర్‌వోలు రెడ్డెప్ప, మల్లిఖార్జునరెడ్డిలు, పోలీసులు ఉన్నారు. ఇదిలా ఉండగా ఆమినిగుంట సర్పంచ్, బూరగపల్లె వలంటీర్ బూరగపల్లెలోని ఓటర్లను ప్రలోభపెట్టేందుకు యత్నించారని సమాచారం.

వైసీపీ కవ్వింపు చర్యలు.. బల్లలో స్వల్ప ఉద్రిక్తత



టీడీపీ ప్రచారం వద్ద నినాదాలు చేస్తున్న వైసీపీ కార్యకర్తలు

రామకుప్పం, మే 6: రామకుప్పం మండలం బల్లలో వైసీపీ శ్రేణులు టీడీపీ శ్రేణుల పట్ల కవ్వింపు చర్యలకు దిగాయి. ఆ సమయంలో కొంతసేపు అక్కడ ఉద్రిక్తత నెలకొంది. అయితే టీడీపీ నాయకులు తమ శ్రేణులను నిలువరిం చడంతో పరిస్థితి సద్దుమణిగింది. టీడీపీ, వైసీపీ శ్రేణులు సోమవారం బల్ల పంచాయతీలో ప్రచారాలు నిర్వహించాయి. ఉదయం వైసీపీ శ్రేణులు బల్లలో ప్రచారం ముగించుకుని పెద్దకురబలపల్లెకు చేరుకున్నాయి. అప్పటికే ఆ గ్రామంలో ప్రచారం చేస్తున్న టీడీపీ నాయకులు ఇక కొన్ని ఇళ్లకు మాత్రమే వెళ్లాల్సి ఉందని అవిపూర్తికాగానే తాము బల్లకు వెళ్లిపోతామని తర్వాత ప్రచారం చేసుకోవచ్చని వైసీపీ వారికి సూచించారు. ఆ మేరకు టీడీపీ వారు ప్రచారం పూర్తి చేసుకుని బల్లకు వెళ్లి పోయారు. అయితే టీడీపీ శ్రేణులు బల్లకు చేరుకోగానే అక్కడ కొందరు వైసీపీ కార్యకర్తలు జెండాలు ఊపుతూ, నినాదాలు చేస్తూ వారికి ఎదురు వచ్చారు. మరికొద్దిసేపటికే స్థానిక సర్పంచు విజయ్‌కుమార్ అక్కడకు చేరుకున్నారు. దీంతో ఇరు పార్టీల శ్రేణులు పోటాపోటీగా నినాదాలతో హోరెత్తించారు. ఇరువైపులా కొంతమంది కార్యకర్తలు సవాళ్లు విసురుకుంటూ ముందుకు సాగారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. టీడీపీ ఎస్సీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మునస్వామి, బీసీసెల్ కార్యనిర్వాహకకార్యదర్శి పత్ర నారాయణాచారి తదితర నేతలు తమ పార్టీ వారిని అతి కష్టం మీద నిలువరించారు. ఇలా కవ్వించడం మంచిది కాదని సర్పంచు విజయ్‌కుమార్‌కు తెలిపారు. ఎవరి ప్రచారం వారు చేసుకోవాలని సూచించారు. దీంతో సర్పంచు వైసీపీ శ్రేణులతో బాటు అక్కడి నుంచి వెళ్లారు.

ఎవరి ప్రచారం వారు చేసుకోవాలి: ఎస్ఐ

ఎస్ఐ శివకుమార్ తమ సిబ్బందితో బల్లకు చేరుకున్నారు. ఇతర పార్టీల వారికి ఇబ్బంది లేకుండా ఎవరి ప్రచారం వారు నిర్వహించుకోవాలని సూచించారు.

టీడీపీ రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం



బొమ్మయ్యగారిపల్లె పంచాయతీలో ప్రచారంలో చల్లా సుప్రియారెడ్డి

రొంపిచెర్ల, ఏప్రిల్ 6: రాష్ట్ర భవిష్యత్ కోసం టీడీపీ అధికారంలోకి రావాలని పుంగనూరు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా రామచంద్రారెడ్డి సతీమణి చల్లా సుప్రియారెడ్డి తెలిపారు. సోమవారం ఆమె మండలంలోని బొమ్మయ్యగారిపల్లె పంచాయతీలోని గ్రామాల్లో ప్రచారం చేశారు. టీడీపీ అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, ప్రతి మహిళకూ నెలకు రూ.1500 నగదు అందిస్తామని వివరించారు. మండల పార్టీ అధ్యక్షుడు ఉయ్యాల రమణ, సహదేవ పాల్గొన్నారు. ● తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే సోమల మండలం సోమప్పచెరువు మరమ్మతు చర్యలు చేపడుతామని చల్లారామచంద్రారెడ్డి అన్నారు. సోమవారం ఆయన సోమల మండల నాయకులతో మాట్లాడారు. కట్టతెగిపోయి నాలుగు సంవత్సరాలు అవుతున్నా పాలకులు ఇసుక తవ్వకాల కోసం కట్టను బాగు చేయలేదని విమర్శించారు.

చౌడేపల్లె: ఎన్‌డీఏ ప్రభుత్వంతోనే దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని పుంగనూరు బీజేపీ కన్వీనర్ మదన్‌మోహన్ పేర్కొన్నారు. సోమవారం ఆయన స్థానిక బస్టాండులో జరిగిన బహిరంగ సమావేశంలో మాట్లాడారు. సీఎంగా చంద్రబాబు, ప్రధాన మంత్రిగా నరేంద్రమోదీ ఉంటే దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందుతాయన్నారు. పరిశ్రమలు వస్తాయని, రైతుల అభివృద్ధి చెందుతారని, సంక్షేమ పథకాలు అందరికీ అందుతాయని వివరించారు. రాష్ట్రంలో దాడులు దౌర్జన్యాలు లేకుండా ప్రజలు ప్రశాంతంగా ఉండాలంటే టీడీపీ కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. పుంగనూరు అభివృద్ధి కోసం సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి చల్లా రామచంద్రారెడ్డిని ఎమ్మెల్యేగా, కమలం పువ్వు గుర్తుపై ఓట్లేసి రాజంపేట ఎంపీగా నల్లారి కిరణ్ కుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కడియాల మనోహర్, ప్రవీణ్‌కుమార్, చిన్నికిశోర్ తదితరులు పాల్గొన్నారు.

తూగుండ్రం గ్రామీణబ్యాంక్ కొత్త మేనేజర్‌గా సుమన్

గంగాధరనెల్లూరు : తూగుండ్రం సప్తగిరి గ్రామీణబ్యాంక్‌కు మేనేజర్‌గా సుమన్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. సత్యవేడు నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ మేనేజర్‌గా పనిచేస్తున్న కృపానందం గంగవరానికి బదిలీపై వెళ్లారు.

అరాచక పాలనకు చరమగీతం పాడాలి

గురజాల జగన్మోహన్




ఓబనపల్లె కాలనీలో మాట్లాడుతున్న గురజాల జగన్మోహన్, ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న గురజాల చెన్నకేశవులు నాయుడు తదితరులు

చిత్తూరు సిటీ, మే 6: వైసీపీ రాక్షస పాలనకు చరమగీతం పాడాలని ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్ పిలుపునిచ్చారు. సోమవారం ఆయన నగరంలోని 45, 46, 47, 48, 49 డివిజన్లపరిధిలోని పంట్రాంపల్లి, పాంచాలిపురం, రాజుగుడి, ఓబనపల్లి కాలని, బొజ్జయ్యనాయుడు వీధి, దుర్గాకాలని, కోడిగుట్ట ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. గురజాల మాట్లాడుతూ సీఎం జగన్ పాలనలో అన్నివర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, జనరంజక పాలన రావాలంటే టీడీపీ అధినేత చంద్రబాబు మళ్ళీ ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీ అధికారంలోకి రాగానే చిత్తూరు నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఎంపీ అభ్యర్థిగా దగ్గుమళ్ళ ప్రసాదరావును భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సీకే బాబు, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, మాజీ మేయర్ కటారి హేమలత, నారా గిరిష్ రాష్ట్ర తెలుగుమహిళ కార్యనిర్వాహక కార్యదర్శి సీఎం విజయ నేతలు కంద, ఈశ్వర్, శ్రీదుర్గ, ఉదయ్‌కుమార్, జనసేన, బీజేపీ నేతలు పాల్గొన్నారు.

నగరంలోని 26వ వార్డులో తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు వైవీ రాజేశ్వరితో కలసి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్ సతీమణి ప్రతిమ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా గురజాల జగన్మోహన్, ఎంపీ అభ్యర్థిగా ప్రసాదరావులను గెలిపించాలని కోరారు.గురజాల జగన్మోహన్ తండ్రి గురజాల చెన్నకేశవులు నాయుడు, టీడీపీ పార్లమెంటు ప్రధాన కార్యదర్శి కోదండయాదవ్ ఆధ్వర్యంలో 39వ డివిజన్ బజారు వీధి, మార్కెట్ చౌక్, చర్చివీధి ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించి ఉమ్మడి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో చల్లగుండ్ల మీనా, రాణి, గిరి తదితరులు పాల్గొన్నారు. ● మాజీ ఎమ్మెల్యే సీకే బాబు తనయుడు సీకే సాయి కృష్ణారెడ్డి 27, 28 డివిజన్ల పరిధిలోని కొండమిట్ట ప్రాంతంలో ప్రచారం నిర్వహించి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

చిత్తూరు రూరల్ : చిత్తూరురూరల్ మండలం చెర్లోపల్లిలో టీడీపీ సీనియర్ నాయకుడు చంద్రప్రకాష్ పార్టీ తరపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సీకే బాబు, టీడీపీ నాయకులు జయచంద్రనాయుడు, మోహన్‌రాజ్, శశికర్‌బాబు, సుధీర్, బాలకృష్ణనాయుడు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి : టీడీపీ



అరగొండలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు

తవణంపల్లె, మే 6: టీడీపీ అధినేత చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని టీడీపీ నేతలు తెలిపారు. సోమవారం మండలంలోని అరగొండ పంచాయతీ పరిధిలోని అరగొండ, ఫైమాఘం తదితర గ్రామాల్లో టీడీపీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు టీడీపీ నాయకులు మాట్లాడుతూ ఒక్క అవకాశం అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలను సర్వనాశనం చేశారన్నారు. రాష్ట్రంలో టీడీపీ అధికారం చేపడితేనే రాష్ట్రం అభివృద్ధి సాధ్యమని అన్నారు. చిత్తూరు ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ల ప్రసాద్‌రావు, పూతలపట్టు ఎమ్మెల్యే అభ్యర్థి మురళీ మోహన్‌లను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం సూపర్ సిక్స్ కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు గాలి దిలీప్‌కుమార్, రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్‌చౌదరి, మండల గౌరవ అధ్యక్షుడు వేణుగోపాల్‌నాయుడు, మాజీ వైస్ ఎంపీపీ భాస్కర్‌నాయుడు, అర్ధగిరి ఆలయం మాజీ ఛైర్మన్ జెట్టిపల్లె శ్రీనివాసులు, క్లస్టర్ ఇన్‌ఛార్జిలు మోహన్‌నాయుడు, సునీల్, నాయకులు అమరేంద్ర నాయుడు, వినాయక, శ్రీధర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నగరిలో కాంగ్రెస్ అభ్యర్థి ప్రచారం

నగరి మే6: పట్టణ పరిధిలోని కొత్తపేట, చింతలపట్టెడ, నగరిపేట, కాకవేడులలో సోమవారం నగరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాకేష్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఎన్నికలలో విజయం సాధిస్తే కాంగ్రెస్‌పార్టీ చేపట్టే సంక్షేమ పథకాల గురించి వివరించారు. హస్తం గుర్తుకు ఓటేసి కాంగ్రెస్‌ను గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు బాబు, నటరాజమొదలి యార్, డిల్లీ, దేశయ్య, చిరంజీవిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్రంలో రాక్షస పాలన అంతం చేయాలి

డాక్టర్ థామస్




నిశ్శింకాపురంలో మాట్లాడుతున్న డాక్టర్ థామస్, మొండివెంగనపల్లెలో థామస్ తనయుడు రాహుల్ ప్రచారం

పాలసముద్రం, మే6: రాష్ట్రంలో రాక్షసపాలన పోవాలంటే మళ్ళీ చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి రావాలని గంగాధరనెల్లూరు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ థామస్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని బాలకృష్ణాపురం, ఆముదాల, వెంగళరాజుకుప్పం, సింహరాజుపురం, పాలసముద్రం, శ్రీకావేరిరాజుపురం పంచాయతీల్లో ఆయన ఇంటింటికీ వెళ్ళి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో ఇసుక, మైనింగ్ మాఫియా ఎక్కువైందని, ప్రజల ఆస్తులను కూడా కాజేసేందుకు జగనన్న భూరక్ష కొత్త చట్టం తెచ్చారని, దీనివల్ల మీ భూములకు కూడా భద్రత లేకుండా పోయిందన్నారు. రాష్ట్రం బాగుపడాలంటే టీడీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి భీమనేని చిట్టిబాబు నాయుడు, నాయకులు శేఖర్ రాజు, వాసు నాయుడు, జె. విజయ్‌కుమార్, రవి నాయుడు, వెంకటేశులు నాయుడు, వాసు యాదవ్, అరుణ్‌నాథన్, బాబు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కార్వేటినగరం : కార్వేటినగరం పంచాయతీ బండిరేవు కాలనీలో జీడీ నెల్లూరు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ థామస్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అరాచక వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపాలని, రాష్ట్రాభివృద్ధి కోసం పాటుపడే టీడీపీని సైకిల్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెంగల్‌రాయల్ యాదవ్, రాజేందర్‌రెడ్డి, నాగేశ్వరాజు, తిరుమలనాథ్, రవియాదవ్, జనసేన నాయకులు యుగంధర్, బీజేపీ నాయకులు రాజశేఖర్ పాల్గొన్నారు.

వెదురుకుప్పం : తండ్రి గెలుపు కోసం తనయుడు ఇంటింటి ప్రచారం చేపట్టారు. సోమవారం వెదురుకుప్పం మండలం మొండివెంగనపల్లెలో తెలుగుదేశం పార్టీ గంగాధరనెల్లూరు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ థామస్‌కు ఓటేయాలని అతడి కుమారుడు రాహుల్ ప్రచారం చేశారు. అనంతరం సూపర్ సిక్స్ కరపత్రాలను పంపిణీ చేశారు. జనసేన పార్టీ ఇన్‌చార్జి డాక్టర్ యుగంధర్ పొన్న, జనసేన పార్టీ యువజన మండలాధ్యక్షుడు కావలి సతీష్, నియోజకవర్గ టీఎన్‌టీయూసీ ఉపాధ్యక్షుడు పోటుగారి గంగయ్య, టీడీపీ నాయకులు పులికంటి బాబురెడ్డి, చెంగల్రాయరెడ్డి పాల్గొన్నారు.

భక్తి ప్రపత్తులతో రుద్రాభిషేకం

చిత్తూరు కల్చరల్, మే6: గిరింపేట సత్యసాయి సంస్థాన్‌లో సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో సోమవారం ఉదయం సాయి లింగేశ్వరస్వామికి రుద్రాభిషేకం నిర్వహించారు. సత్యసాయిబాబా మాతృమూర్తి ఈశ్వరమ్మ జయంతి సందర్భంగా బాల వికాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి వికాష్ శిక్షణ కార్యక్రమాలు సోమవారం ముగిసాయి. కార్యక్రమంలో సత్యసాయి సేవాసమితి జిల్లా అధ్యక్షుడు మధుసూదనం, నగర కన్వీనర్ ఆర్.శేషనారాయణ, పాండురంగం,గజేంద్రరెడ్డి, దాము, శ్రీకంఠయ్య పాల్గొన్నారు.

ఓటుతో రాక్షస పాలన అంతం చేయండి




మహాసముద్రం, కీరమంద గ్రామాల్లో ప్రచారం చేస్తున్న ఎన్‌పీ జయప్రకాష్, టీడీపీ నేతలు

బంగారుపాళ్యం, మే 6: రాష్ట్రంలో రాక్షస పాలనను మీ ఓటుతో అంతం చేయాలని మండల టీడీపీ అధ్యక్షుడు ఎన్‌పీ జయప్రకాష్ అన్నారు. సోమవారం మండలంలోని మహాసముద్రం, గుంతూరు, తగ్గువారిపల్లె, తుంబపాళ్యం, చీగూరుపల్లె గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలపై జరుగుతున్న దాడులు ఆగాలంటే, యువతకు ఉపాధి రావాలంటే టీడీపీ అధికారంలోకి రావాల్సిన అవసరమన్నారు. ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ల ప్రసాద్‌రావు, ఎమ్మెల్యే అభ్యర్థి మురళీమోహన్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు జయచంద్రనాయుడు, ధరణి, కోకో ప్రకాష్‌నాయుడు, అనిల్, కమలనాథరెడ్డి, లోకనాధనాయుడు, వంశీ, రమేష్, గిరిబాబు, నవీన్ చౌదరి, ప్రవీణ్, సుదర్శన్‌నాయుడు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఉండాలంటే టీడీపీని ఆదరించండి

గాలి భానుప్రకాష్




భానుప్రకాష్ సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్న కార్యకర్తలు

విజయపురం, మే 6: అన్నివర్గాలు ప్రశాంతంగా ఉండాలంటే టీడీపీనీ ఆదరించాలని నగరి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భానుప్రకాష్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని గొల్లకండ్రిగలో గాండ్ల సంఘం నేత శరవణ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భాను మాట్లాడుతూ వైసీపీ అధికారంలో వచ్చిన తర్వాత రాష్ట్రంలో ప్రశాంతత కొరవడిందని, దౌర్జన్యం, దోపిడి పెరిగిందని ఆరోపించారు. అనంతరం పన్నూరు బీసీ కాలనీలో 20 మంది టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. కార్యక్రమంలో నాయకులు బాలసుబ్రహ్మణ్యంరాజు, రమేష్‌రాజు, గుణభూషణమ్మ, రామచంద్రారెడ్డి, శివలింగం, రఘునాథరెడ్డి, బెంజిమన్, ముకుందరెడ్డి, బాబు, గోవర్ధన్, రవిచంద్రారెడ్డి, సుధాకర్, మునిభాస్కర్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

నగరి : నగరి మండలం వేలావడికి చెందిన జాకీర్‌హుస్సేన్, సలీమ్, అబ్దుల్‌నసీమ్ మరో 30 మంది ముస్లిం యువకులు వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. నగరి టీడీపీ కార్యాలయంలో సోమవారం టీడీపీ అభ్యర్థి గాలి భానుప్రకాష్ చేతులమీదుగా టీడీపీ కండువా కప్పుకున్నారు. అలాగే గుడికండ్రిగలో దేవమ్మగుడి మాజీ ఛైర్మన్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికెళ్లి సైకిల్‌గుర్తుకు ఓటేసి టీడీపీని గెలపించాలని ప్రచారం చేశారు.



శ్రద్ధాంజలి

కీ॥శే॥ మహాసముద్రం నరసింహారెడ్డి గారు

మరణం : 05-05-2024

రాజకీయ కురువృద్ధులు, ఎందరికో ఆదర్శనీయులు

గౌ॥శ్రీ మహాసముద్రం నరసింహారెడ్డి గారు

05-05-2024, ఆదివారం స్వర్గలోక ప్రాప్తి చెందారు. వీరి పార్థివ దేహం అభిమానుల సందర్శనార్థం బుధవారం ఉ॥ నుంచి పులికల్లు వారి స్వగృహము నందు వుంచబడును.

వీరి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్తిస్తూ ...

అంత్యక్రియలు : 08-05-2024 బుధవారం మ॥ 2.00 గంటలకు స్వగ్రామం పులికల్లు నందు అంత్యక్రియలు నిర్వహించబడును.

చెల్లెళ్ళు : జి. సరస్వతి, ఏ.అన్నపూర్ణ
తమ్ముళ్ళు : యం.రాజేంద్ర రెడ్డి, యం.జ్ఞానేంద్ర రెడ్డి, Ex.MP యం. చంద్రశేఖర్ రెడ్డి
కుమారులు : యం.దయాసాగర్ రెడ్డి, యం.కిరణ్‌కుమార్ రెడ్డి
మనుమలు : డా॥ ప్రజీత్ రెడ్డి, సుజీత్ రెడ్డి, డా॥ జయదీప్ రెడ్డి, సుజయ్ రెడ్డి
యం.ప్రతాప్ రెడ్డి & బ్రదర్స్ (గుంటిపల్లి) మరియు కుటుంబ సభ్యులు

పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకోండి

చిత్తూరు, మే 6: పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని ప్రభుత్వ ఉద్యోగులందరూ సద్వినియోగం చేసుకోవాలని జేసీ శ్రీనివాసులు కోరారు. సోమవారం కలెక్టరేట్‌లో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో పీవో, ఏపీవో, ఓపీవో, మైక్రో అబ్జర్వర్లు, అత్యవసర సర్వీసు ఓటర్లు 2681 మంది ఉండగా ఆదివారం నాటికి 1931 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు. మే 1నాటికి ఫారం- 12 అందజేయని ఉద్యోగులు సైతం పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని కల్పించిందని, దాన్ని ఈనెల 8లోగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రశాంతంగా సీనియర్ సిటిజన్ల పోలింగ్

విజయపురం, మే 6: మండలంలో సోమవారం సీనియర్ సిటిజన్లకు పోలింగ్ ప్రశాంతగా జరిగిందని తహసీల్దార్ మల్లికార్జునరావ్ తెలిపారు. మండలంలో 80 సంవత్సరాలకు పైబడిన సీనియర్ సిటిజన్లు మొత్తం 8 మంది దరఖాస్తు చేసుకున్నారని, వారికి ఎలాంటి అవాంతరం లేకుండా బ్యాలెట్ పేపర్ ద్వారా ఓటు హక్కు కల్పించామన్నారు.

నగరి : నగరి నియోజకవర్గంలో ముగ్గురు వయోవృద్ధులు తమ ఓటుహక్కును ఇంటివద్దే వినియోగించుకున్నారు. నగరిలో ఒకరు, నగరి మండలం ముడిపల్లిలో ఒకరు, పుత్తూరు మండలంలో ఒకరు ఓటుహక్కును వినియోగించుకున్నట్లు ఆర్వో వెంకటరెడ్డి తెలిపారు.

రెండో రోజూ కొనసాగిన బ్యాలెట్ పోలింగ్

పూతలపట్టు/గంగాధరనెల్లూరు, మే 6: పూతలపట్టు ఉన్నత పాఠశాలలో పోస్టల్ బ్యాలెట్ ఎన్నికలు రెండో రోజు ప్రశాంతంగా జరిగాయి. పూతలపట్టులో 95, ఐరాలలో 112, తవణంపల్లెలో 138, బంగారుపాళ్యంలో 132, యాదమరిలో 85లతో కలిపి మొత్తం 464 ఓట్లు పోలయ్యాయి. గంగాధరనెల్లూరు ప్రాథమిక పాఠశాలలో రెండవ రోజూ 419మంది పోస్టల్ బ్యాలెట్‌ను ఉద్యోగులు వినియోగించుకున్నారు. కాగా మొత్తం ఉద్యోగస్థులు పోస్టల్ బ్యాలెట్ కోసం 1994మంది దరఖాస్తులు చేసుకోగా, వారిలో మొదటిరోజు, రెండవ రోజు కలిపి 1756మంది వివిధ శాఖల ఉద్యోగస్థులు పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకున్నారని ఎన్నికల అధికారులు పేర్కొన్నారు.

స్పెషల్ పోలీసు అబ్జర్వర్‌ను కలిసిన కలెక్టర్

చిత్తూరు, మే 6: ఎన్నికల సంఘం జిల్లాకు నియమించిన రాష్ట్ర స్పెషల్ పోలీసు అబ్జర్వర్ దీపక్ మిశ్రా సోమవారం చిత్తూరుకు చేరుకున్నారు. ఆయన్ను కలెక్టర్ షన్మోహన్ ఓ హోటల్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించారు. కలెక్టర్‌తోపాటు ఎన్నికల పరిశీలకులు కైలాష్‌వాంఖడే, శంకర్‌ప్రసాద్‌శర్మ ఉన్నారు.

తృటిలో తప్పిన ప్రమాదం

విజయపురం, మే 6: జంబాడ - పాతార్కాడు మార్గంలో సోమవారం విద్యుత్ స్తంభం నేలకొరిగి తీగలు మండుకున్నాయి. చిన్న జంబాడ వద్దనున్న కోరాప్యాక్ ఫ్యాక్టరీ లారీ విద్యుత్ లైన్‌కు తగలడంతో స్తంభం నేలకొరిగి లైన్లు కలవడంతో ప్రమాదం సంభవించింది. గ్రామస్తులు ట్రాన్స్‌కో ఏఈ చంద్రబాబుకు సమాచారం అందించి విద్యుత్ నిలుపుదల చేయడంతో ప్రమాదం తప్పింది.

జీడీనెల్లూరు అభివృద్ధికి కృషి చేస్తా



వెదురుకుప్పం, మే 6: గంగాధర నెల్లూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడానికి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ జీడీ నెల్లూరు ఎమ్మెల్యే అభ్యర్థి రమేష్‌బాబు అన్నారు. సోమవారం వెదురుకుప్పం మండలంలోని బొమ్మయ్యపల్లె, ఆళ్లమడుగు, యనమలమంద, దేవరగుడిపల్లె, తిప్పినాయుడు పల్లెలో ప్రచారం చేశారు. పార్టీ శ్రేణులతో కలసి హస్తం గుర్తుపై ఓట్లేయాలని కోరారు.

నిరసనలు, ర్యాలీలకు ఎలా అనుమతిస్తారు?

● మీడియా సమావేశంలో ఎస్సీ నాయకులు



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సీ నాయకులు

గుడిపాల, మే 6: ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నప్పుడు ర్యాలీలు, నిరసనలకు ఎలా అనుమతిస్తారని చిత్తూరు పార్లమెంటు ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు పీటర్, మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రమేష్, చల్లా, మండల టీడీపీ ఉపాధ్యక్షుడు అనిల్‌కుమార్ అన్నారు. సోమవారం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్ ఎస్సీలను కించపరిచేలా మాట్లాడారని, అందుకు నిరసన ర్యాలీ చేయడానికి వైసీపీ నాయకులకు ఎస్ఐ ఎలా అనుమతిస్తారని ప్రశ్నించారు. ఎస్ఐపై ఈసీకి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో జాని, బల్లయ్య, దేవ, హాలిడే, టీడీపీ నాయకులు గోవింద గౌడ్, నాగరాజ్ యాదవ్, బాలసుబ్రహ్మణ్యం యాదవ్, సుధాకర్ యాదవ్, రాధాకృష్ణ, పృధ్వీ, నవీన్ పాల్గొన్నారు.

CORRECTION OF DOB

I, **G.RAMACHANDRA REDDY**, Father of Service No.15322837L, Rank: HAV, **G.DHANANJAYA REDDY**, resident of D.No.5-71, Arimakulapalli Village, Kennatam palli Post, Yadamari Mandal, Chittoor District, AP, Pin-517422 hereby declare that I have to correct my date of birth from **55 years (** DOB as per Service record) to **01-01-1942** (as per Aadhar Card and other records)

इंडियन बैंक Indian Bank **ఇండియన్ బ్యాంక్**
ALLAHABAD
కొంగారెడ్డిపల్లి బ్రాంచ్, చిత్తూరు

డిమాండ్ నోటీసు ANNEXURE-II

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం-2002 సెక్షన్ 13(2) క్రింద జారీ చేయబడిన నోటీసు

ఋణగ్రహీత/తనఖాదారు: 1.శ్రీ ఎస్ఆర్ ప్రతాప్ రెడ్డి,
ప్రొ: మెస్సర్స్ ఎక్సెల్ ఇంజనీరింగ్ & మినరల్స్, ప్లాట్ నెం.67, ఇండస్ట్రియల్ ఎస్టేట్, చిత్తూరు-517001.
నివాస చిరునామా: శ్రీ ఎస్ఆర్ ప్రతాప్ రెడ్డి,
డి.నెం.22-928/3, 1వ మెయిన్, విజయనగర్ కాలనీ, చిత్తూరు, ఆం.ప్ర., పిన్-517001.
హామీదారు: 1) శ్రీమతి టి లీలా, భర్త: ఎస్ఆర్ ప్రతాప్ రెడ్డి,
డి.నెం.22-928/3, 1వ మెయిన్, విజయనగర్ కాలనీ, చిత్తూరు, ఆం.ప్ర., పిన్-517001.

విషయం: ఇండియన్ బ్యాంక్ కొంగారెడ్డిపల్లి శాఖ వారి వద్ద గల మీ SOD A/c No.6015844729 గురించి

మీరు తీసుకున్న రుణం యొక్క బకాయి తిరిగి చెల్లించే తేదీ వరకు అంగీకరించిన రేటుతో సహా **తేది.22.02.2024 నాటికి రూ.15,37,699 (అక్షరాల పదిహేను లక్షల ముప్పై ఏడు వేల ఆరు వందల తొంభై తొమ్మిది రూపాయలు మాత్రమే)** మరియు **తేది.23.02.2024** నుండి జమకూడు తదుపరి వడ్డీతో పాటు తిరిగి చెల్లించడంలో విఫలమైనారు.

బ్యాంకు వారు **తేది.22.02.2024** నాటికి **రూ.15,37,699 (అక్షరాల పదిహేను లక్షల ముప్పై ఏడు వేల ఆరు వందల తొంభై తొమ్మిది రూపాయలు మాత్రమే)** బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించమని మిమ్మల్ని కోరుతూ సర్ఫేసి చట్టం క్రింద నోటీసు జారీ చేసారు. సదరు నోటీసు మీకు రిజిష్టర్డ్ పోస్ట్/కొరియర్/స్పీడ్ పోస్ట్ / (వర్తించని దానిని కొట్టివేయండి) ద్వారా పంపబడింది. అది బట్వాడా కాకుండా తిరిగి వచ్చింది. దాని ఒక కాపీని పైన తెలిపిన ఋణగ్రహీత/హామీదారు చిరునామాలో అతికించబడింది.

ఈ నోటీసు ప్రకారం మీరు **తేది.23.02.2024 నుండి** చెల్లింపు తేదీ వరకు జమకూడు వడ్డీతో కలిపి 60 రోజులలోపు చెల్లించుటలో విఫలమైతే, ఈ దిగువ షెడ్యూల్‌లో పేర్కొన్న తనఖాగా ఉంచిన ఆస్తులపై వ్యతిరేకంగా చర్యలు తీసుకొనుటకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ వారి ఎన్‌ఫోర్స్‌మెంట్ ద్వారా సంక్రమించిన హక్కు బ్యాంకు వారికి కలదు. ఈ నోటీసు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు అందుబాటులో ఉన్న ఏ ఇతర హక్కులు/పరిహారానికి ఎలాంటి పక్షపాతం లేకుండా జారీ చేయబడింది.

మేము SARFAESI చట్టంలోని సెక్షన్ 13(8)లోని నిబంధనలకు మరియు సెక్యూరిటీలపై మీ విమోచన హక్కులకు సంబంధించి రూపొందించిన నిబంధనలకు దృష్టి సారిస్తాము.

ఈ నోటీసు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు అందుబాటులో ఉన్న ఏ ఇతర పరిష్కారానికి పక్షపాతం లేకుండా ఉంది. ప్రస్తుతం DRT/DRAT/కోర్టు యొక్క DRT/RO ముందు పెండింగ్‌లో ఉన్న ప్రొసీడింగ్‌లను కొనసాగించడానికి మరియు పొందిన ఆర్డర్/డిక్రీని అమలు చేయడానికి దాని హక్కుతో సహా పొందింది.

తనఖాలోని స్థిరాస్తి వివరములు

తనఖాదారు పేరు/యజమాని పేరు: Regd. MOTD డాక్యుమెంట్ నెం.555/2012, తేది: 24-02-2024 ప్రకారం శ్రీ ఎస్ఆర్ ప్రతాప్ రెడ్డి, తండ్రి: ఎస్ మునిరెడ్డి గారి పేరున కలదు. చిత్తూరు జిల్లా, చిత్తూరు సబ్ జిల్లా, చిత్తూరు మండలం, చిత్తూరు మున్సిపాలిటీ, నెం.77, గాండ్లపల్లె రెవెన్యూ గ్రామ సర్వే నెం.386/1, 385, 384/2 మరియు 397/2లోని ప్లాట్ నెం.24లో ఖాళీ స్థలం. **హద్దులు: తూర్పు:** ప్లాట్ నెం.18 రామమూర్తి రెడ్డి గారికి చెందినది. **పడమర:** 33 అడుగుల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** డాక్టర్ టి లీలా గారికి అమ్మిన స్థలం, **దక్షిణం:** ప్లాట్ నెం.25.
వీటి మధ్య కొలతలు: తూర్పు నుండి **పడమర:** 60 అడుగులు, **ఉత్తరం** నుండి **దక్షిణం:** 40 అడుగులు
విస్తీర్ణం: 2400 చ॥అ॥

తేది : 06.05.2024
ప్రదేశం : చిత్తూరు

సం/- అధీకృత అధికారి
ఇండియన్ బ్యాంక్, కొంగారెడ్డిపల్లి బ్రాంచ్